ఫోన్ ఈఎంఐ చెల్లించలేదని.. యువకుడిని బందీగా చేసి, రక్తాన్ని విక్రయించి!






www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 41 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శుక్రవారం సెప్టెంబర్ 18,2026 పేజీలు:12 వెల.10/-


# అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం

- పోరాట యోధులకు సీఎం నివాళులు
- ఆత్మగౌరవం, హక్కుల కోసం తెలంగాణ పోరాటం
- సెప్టెంబర్ 17కు చరిత్రలో ప్రత్యేక స్థానం
- రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం
- 1948 సెప్టెంబర్ 17న భారత్‌లో హైదరాబాద్ విలీనం
- రాచరికం నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్పు
- ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతున్నాం: రేవంత్
- తెలంగాణ తలసరి ఆదాయం రూ.4.18 లక్షలు
- కృష్ణా జలాల వాటా కోసం న్యాయ పోరాటం




**హైదరాబాద్:**
తరతరాల అణచివేత, దోపిడీ, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళు లర్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు. అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల చైతన్యాన్ని రగిల్చింది. సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానముంది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణచివేతలు.. చివరి దశలో రజాకారుల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాడారు.
హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారు. ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైంది. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భమది. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నాం. తెలంగాణ పొరుగు రాష్ట్రాలతోనే కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలు. దేశ తలసరి ఆదాయం కంటే ఇది 91 శాతం అధికం. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నాం. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టాం." అని రేవంత్ వివరించారు.

# విద్యుత్తు పొదుపుపై ప్రత్యేక దృష్టి అవసరం



- » భవిష్యత్తులో విద్యుత్తు అవసరం మరింత పెరుగుతుంది
- » ఉత్పత్తితో పాటు పొదుపుకూ ప్రాధాన్యం: భట్టి
- » విద్యుత్తు వృథాను అరికట్టాలి
- » ఏటా కాదు.. నిరంతర ఇంధన ఆడిట్ అవసరం
- » ఆధునిక మోటార్లు, కూలింగ్ వ్యవస్థలతో పొదుపు
- » ఏఐతో విద్యుత్తు వృథాను గుర్తించాలి
- » తక్కువ విద్యుత్తు వినియోగంతో నిర్వహణ వ్యయాలు తగ్గుతాయి

**మాదాపూర్,**
తెలంగాణలో వేగంగా సాగుతున్న పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తితోపాటు పొదుపుపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీసీఐఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన '25వ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'స్థిరమైన అభివృద్ధికి ఇంధన సామర్థ్యమే అత్యంత ఆచరణాత్మక మార్గం, తెలంగాణాలో భవిష్యత్తులో విద్యుత్తు అవసరం మరింత పెరుగుతుంది. మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలు, పారిశ్రామిక ప్రక్రియల ద్వారా విద్యుత్తు వృథాను అరికట్టాల్సిన అవసరముంది. ఇంధన ఆడిట్‌ను ఏడాదికి ఒకసారి చేసే తంతులా కాకుండా, నిరంతరం నిర్వహణ ప్రక్రియగా మార్చాలి. పరిశ్రమలు తక్కువ విద్యుత్తును వినియోగిస్తే, వాటి నిర్వహణ వ్యయం సైతం తగ్గుతుంది. ఏఐ వంటి ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్తు వృథాను గుర్తించి, వినియోగాన్ని మరింత సమర్థంగా మార్చుకోవాలి' అని తెలిపారు.
కార్యక్రమంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమిట్ ఛైర్మన్ తేజ్‌ప్రీత్‌సింగ్ చోప్రా, ఎన్‌టీపీసీ ఆపరేషన్, సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్‌శర్మ, శేషసాయి పేపర్ అండ్ బోర్డ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గణేశ్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి, మహాలక్ష్మి గ్రూప్ ఛైర్మన్ వై.హరిశ్చంద్రప్రసాద్, సీఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మన్ సి.శేఖర్‌రెడ్డి, సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.




# పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలు విడుదల

**హైదరాబాద్:**
పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) విడుదల చేసింది.

2లో



# డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు

- పవర్ బ్యాంక్ పేలడంతో క్యాబిన్‌లో అగ్నికీలలు
- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం
- అప్రమత్తంగా బయటపడ్డ ఎమ్మెల్యే, సిబ్బంది
- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు
- చింతపల్లి వద్ద ఘటన
- మరో వాహనంలో మహబూబాబాద్‌కు ఎమ్మెల్యే
- పవర్ బ్యాంక్ పేలుడుకు కారణాలపై ఆరా

# కేటీఆర్‌కు పొంగులేటి కౌంటర్

- » అఫిడవిట్లలో భూముల వివరాలపై ప్రశ్నలు
- » 2004లో భూములు లేవు.. ఇప్పుడు వందల ఎకరాలా?
- » అఫిడవిట్లలో నిజాలు రాశారా? అంటూ నిలదీత
- » కేసీఆర్ కుటుంబ ఆస్తులపై సమాధానం చెప్పాలని డిమాండ్
- » భూముల పెరుగుదలపై లెక్కలు చెప్పాలని ప్రశ్న
- » అఫిడవిట్లు, మాటలకు పొంతన ఉందా?
- » భూ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమా?




2లో

**హైదరాబాద్:**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

# రేవంత్ ఆస్తులపై విచారణకు సిద్ధమా?: కేటీఆర్

- » కేసీఆర్‌కు 67 ఎకరాలే ఉన్నాయని వెల్లడి
- » వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ అంటూ విష ప్రచారం చేశారని ఆరోపణ
- » ఆస్తులపై విచారణకు తమ కుటుంబం సిద్ధమని ప్రకటన
- » రేవంత్ ఆస్తులపైనా విచారణ జరపాలని సవాల్
- » కేసీఆర్‌కు రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- » చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై బురద చల్లుతున్నారని విమర్శ
- » 22ఏ బాధితుల పక్షానే ఉంటాం: కేటీఆర్




మిగతాది 2లో

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియ షురూ




2లో..

## కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై
# విచారణ షురూ



2లో..

- » రెవెన్యూ అధికారులు రంగంలోకి
- » ఎర్రవల్లి--వెంకటాపూర్ సరిహద్దుల్లో పరిశీలన
- » 325 సర్వే నంబర్‌పై అధికారుల ఆరా
- » అసైన్డ్ భూముల వివరాల సేకరణ
- » 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశం
- » ఫామ్‌హౌస్ విస్తీర్ణం తేల్చే పనిలో అధికారులు
- » 388 ఎకరాల అసైన్డ్ భూమిపై ఆరోపణలు
- » 295 ఎకరాలు రికార్డుల్లో ఉన్నాయన్న సీఎం



# 22ఏ పాపం బీఆర్ఎస్ సర్కార్ దే.. భూదోపిడిపై విచారణ చేస్తాం: పీసీసీ చీఫ్

22ఏ పాపం బీఆర్ఎస్ సర్కారుదేనని అన్నారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. కేసీఆర్ పాలనలో భూదోపిడీపై విచారణ జరిపిస్తామని అన్నారు. 2026 సెప్టెంబర్ 17న మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్.. కేసీఆర్ కుటుంబం వేల ఎకరాలను దోచుకుందని ఆరోపించారు.

2లో..

## సెప్టెంబర్ 19న కోదాడలో
# మెగా జాబ్ మేళా




2లో..

- 300 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు
- టాటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా దిగ్గజ సంస్థలు
- 3 వేల మందికి ఉద్యోగాలు లభించే అవకాశం
- 20 వేల మంది నిరుద్యోగులు వస్తారని అంచనా
- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసిన వారికి ప్రాధాన్యం
- యువత సద్వినియోగం చేసుకోవాలి: ఉత్తమ్
- అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

సూర్యాపేట జిల్లా కోదాడలో శనివారం ( సెప్టెంబర్ 19 ) మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాపై నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## నిజాంను పొగిడే నేతలకు
# డీఎన్ఏ టెస్ట్ చేయాలి

2లో..

- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- నిజాం పాలనపై తీవ్ర విమర్శలు
- తెలంగాణ పోరాట చరిత్రను గుర్తు చేసుకోవాలని సూచన
- నిజాంను గొప్పవాడిగా చిత్రీకరించడం సరికాదని వ్యాఖ్య
- అసెంబ్లీలో నిజాంను ప్రశంసించడం సిగ్గుచేటని విమర్శ
- తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో బండి సంజయ్ వ్యాఖ్యలు
- చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని వెల్లడి

**హైదరాబాద్:**
బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పటేల్ సంకల్పంతో తెలంగాణకు విమోచనం కలిగిందని.. అలాంటిది నిజాంను పొగిడే నాయకులు ఓసారి ఇక్కడి పోరాట చరిత్రను గుర్తు చేసుకోవాలని సూచించారు.



# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియ షురూ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియ షురూ అయ్యింది. తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ (పట్టభద్రుల) ఎమ్మెల్సీ స్థానాలకుగాను ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి విడుదల చేశారు. వచ్చే మార్చి 2027తో ప్రస్తుత పట్టభద్రుల ఎమ్మెల్సీల పదవీ కాలం ముగియనుండటంతో, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సరికొత్తగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయనుంది రాష్ట్ర ఈసీ.

దీనిలో భాగంగా నవంబర్ 1 తేదీ నాటికి డిగ్రీ పూర్తి మూడేళ్లు పూర్తయిన వారందరూ అర్హులు, అయితే గతంలో ఓటు నమోదు చేసుకున్న పాత ఓటర్లు సైతం తప్పనిసరిగా కొత్తగా ఫారం-18ని ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంల నుంచి ఆయా సభ్యుల పదవీ కాలం వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి కానుంది.

**ఈ ప్రక్రియకు సంబంధించిన వివరాలు..**

- **సెప్టెంబర్ 28న ఓటర్ల నమోదు ప్రక్రియకు నోటిఫికేషన్**
- **నవంబర్ 1, 2026 అర్హత తేదీగా ఓటర్ల జాబితా తయారీ**
- **నవంబర్ 6 వరకు ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ**
- **నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల**
- **నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ**

**డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ**

- **గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు తెలంగాణ సీఈఓ కీలక సూచనలు**
- **ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేరున్నవారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి**
- **ఫారం-18తో పాటు ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలు సమర్పించాలి**
- **ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో అవకాశం**
- **ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులు**
- **పోస్టు ద్వారా ఫారం-18 దరఖాస్తుల సమర్పణకు అవకాశం**

# నిజాంను పొగిడే నేతలకు డీఎన్ఏ టెస్ట్ చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో కాస్త తీవ్ర వ్యాఖ్యలే చేశారాయన.

గురువారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్రం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇవాళ నాలుగు పండుగలు ఒకేసారి వచ్చాయని ఆయన అన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, విశ్వకర్మ జయంతి, ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినోత్సవం ఒకేరోజు రావడం ప్రత్యేకమన్నారు. దేశమంతా 1947లో స్వాతంత్ర్యం పొందితే.. తెలంగాణకు ఏడాది ఆలస్యంగా స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సంకల్పంతో తెలంగాణకు విమోచనం కలిగిందన్నారు.

**నిజాం పాలనపై తీవ్ర వ్యాఖ్యలు**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ ప్రజలు విమోచనం సాధించుకున్నారని బండి సంజయ్ అన్నారు. వీర బైరాన్‌పల్లి, పరకాల, గుండ్రాంపల్లి, నిర్మల్ వెయ్యి ఊడల మర్రి వంటి ప్రాంతాల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అలాంటి చరిత్రను పక్కనపెట్టి నిజాంను గొప్పవాడిగా చిత్రీకరించడం సరికాదని అన్నారు.

నిజాంను పొగిడే నాయకులు తెలంగాణ పోరాట చరిత్రను గుర్తు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీలో నిజాంను ప్రశంసిస్తూ మాట్లాడటం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల ధన, మాన, ప్రాణాలను దోచుకుని రక్తపాతం సృష్టించిన నిజాం పాలనను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. నిజాంను పొగిడే నేతలకు డీఎన్ఏ పరీక్షలు చేయాలని, అసలు వారు ఈ దేశ పౌరులేనా? లేక విదేశీ డీఎన్ఏ ఉందా? అనేది చూడాలంటూ వ్యాఖ్యానించారు.

**చరిత్రను భావితరాలకు చెప్పాలి**

తెలంగాణ పోరాట చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నాలను అడ్డుకోవడానికే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని బండి సంజయ్ చెప్పారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని చెప్పారు. గత 12 ఏళ్లలో తెలంగాణకు రూ.12 లక్షల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసిన చరిత్ర మోదీ ప్రభుత్వానిదేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

**అవినీతిపై విమర్శలు**

కొన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ అభివృద్ధిని విస్మరించి అవినీతికి పాల్పడుతూ.. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడానికే పరిమితమవుతున్నాయని బండి సంజయ్ విమర్శించారు. అవినీతికి తావులేకుండా మోదీ పాలన కొనసాగుతోందని అన్నారు.

తెలంగాణ ప్రజలు ఎలాంటి పాలన కావాలో ఆలోచించుకోవాలని ఆయన కోరారు. అవినీతిమయమైన పాలన కావాలా? అవినీతి రహిత పాలన కావాలా? తెలంగాణ చరిత్రను తెరమరుగు చేసే పాలన కావాలా? లేక ఆ చరిత్రను భావితరాలకు అందించే పాలన కావాలా? అని ప్రశ్నించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్న మోదీకి ప్రతి తెలంగాణ పౌరుడు మద్దతు ఇవ్వాలని బండి సంజయ్ కోరారు.

విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ పోరాట చరిత్రను పాట, సంగీతం, దృశ్యరూపంలో ప్రజలకు అందించిన ఆకుల నాగేశ్వర్, వందేమాతరం శ్రీనివాస్, దీపికలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# సీఎం రేవంత్ ఆర్డర్స్.. కేసీఆర్ ఫాం హౌస్ భూఆక్రమణలపై రంగంలోకి రెవెన్యూ శాఖ

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ ఎర్రవల్లి ఫాం హౌస్ భూముల వ్యవహారంలో అధికారులు విచారణ మొదలుపెట్టారు. గజ్వేల్ ఆర్డీఓ, మర్కుక్ ఎమ్మార్వో, ఏడీ సుదర్శన్ ఆధ్వర్యంలో భూముల పరిశీలన కొనసాగుతుంది. ఎర్రవల్లి, శివారు వెంకటపూర్, వరదరాజుపూర్ గ్రామాల సరిహద్దుల్లోని 325 సర్వే నెంబర్లో అసైన్డ్ భూములను అధికారులు పరిశీలిస్తున్నారు. 325 సర్వే నెంబర్లోని అసైన్డ్ భూమి గురించి ఆరా తీశారు.

కేసీఆర్ ఫాం హౌస్ పేరుతో చేసిన భూఆక్రమణలపై తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని రెవెన్యూ యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభ నుంచే ఆదేశించిన మరుసటి రోజే రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. రెవెన్యూ అధికారులకు సరిగ్గా 30 రోజుల సమయం ఇస్తున్నామని, ఈ 30 రోజుల్లోగా పని చేసి ఈ భూమి లెక్క తేల్చకపోతే సంబంధిత అధికారులు మాత్రమే కాదు, బాధ్యులైన మంత్రులపై కూడా నేను చర్యలు తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

కేసీఆర్ ఫాం హౌస్ గురించి సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "1944 సర్వే రికార్డుల ప్రకారం ఎర్రవల్లి గ్రామాన్ని ఆనుకొని 2,447 ఎకరాల భూమి ఉంది. దీని సరిహద్దులో శివార్ వెంకటాపురం గ్రామం ఉంది. ఈ రెండు గ్రామాల సరిహద్దుల మధ్య దాదాపు 300 ఎకరాల భూమి రెండు గ్రామాల రికార్డుల్లోనూ (ఓవర్ ల్యాపింగ్) నమోదై ఉంది. ఈ భూమి ఏ గ్రామానిదన్న వివాదం 1957 నుంచి నలుగుతోంది. ఈ వివాదాస్పద భూమిపై ఉద్యమకారుడినని చెప్పుకునే కేసీఆర్ కన్నుపడింది.

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2017లో చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన, ల్యాండ్ రికార్డ్స్ అప్‌డేషన్‌లో రికార్డులను తమకు అనుకూలంగా మార్చేసుకున్నారు. ఆ 300 ఎకరాలు కొనుగోలు చేసినట్టు కాగితాలు సృష్టించి, ఒక్క కలం పోటుతో కేసీఆర్ ఆ భూమికి యజమాని అయిపోయారు" అని వివరించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వాస్తవ విస్తీర్ణం, అందులో కలిసిన ప్రభుత్వ అసైన్డ్ భూమి లెక్కలు తేల్చాలన్నారు.

"ప్రస్తుతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కుటుంబ సభ్యులందరి పేర్ల మీద రికార్డుల ప్రకారం ఉన్నది 295 ఎకరాల భూమి మాత్రమే. కొనుక్కున్న భూమి ఉంటే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఈ ప్రాంతంలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాల ప్రభుత్వ అసైన్‌మెంట్ భూమి ఉంది. 2017లో ల్యాండ్ రికార్డ్స్ డిలీషన్, అప్‌డేషన్ పేరిట అనేక అక్రమ మార్పులు చేసి ఈ అసైన్డ్ భూమిని రికార్డుల నుంచి మాయం చేశారు.

ఈరోజు అధికారిక రికార్డుల్లో ఉన్న 295 ఎకరాలు కాకుండా, ఎలాంటి రికార్డులు లేని ఈ 388 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా చుట్టూ కంచె వేసి కలిపేసుకుని దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో సామ్రాజ్యాన్ని అనుభవిస్తున్నది పచ్చి నిజం కాదా? ఈ 700 ఎకరాల ఫామ్‌హౌస్ మీ భౌతిక ఆధీనంలో ఉన్నదా లేదా? దీనికి కేసీఆర్ సభకు, రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి" అని సీఎం రేవంత్? రెడ్డి సవాల్ విసిరారు.



# అది వీడియో గేమ్ ఫుటేజ్: పాక్ 'ఫేక్' వార్‌కు భారత్ కౌంటర్

తన అబద్ధపు మాటలు.. అసత్య ప్రచారాలతో అంతర్జాతీయ వేదికలపై ఎన్నిసార్లు భంగపడినా పాకిస్థాన్ బుద్ధి మాత్రం మారట్లేదు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత్‌పై పెద్ద ఎత్తున 'ఫేక్' వార్ చేసి నవ్వులపాలైన దాయాది .. ఇప్పుడు మరోసారి మన వాయుసేనపై బురదజల్లే ప్రయత్నం చేసింది. భారత 'మిగ్-29' కూలిపోయిందంటూ నకిలీ వార్తను ప్రచారం చేస్తోంది. కానీ, మన ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ అసత్య కథనాలను ఆధారాలతో సహా నిరూపించి పాక్ గాలి తీసేసింది. అసలేం జరిగిందంటే..

భారత వాయుసేనకు చెందిన మిగ్-29 యుద్ధ విమానం ల్యాండ్ అవుతుండగా కూలిపోయిందని కొన్ని గంటల నుంచి సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగనప్పటికీ.. పైలట్ తప్పిదమే ప్రమాదానికి కారణమనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే పీఐబీ దీనిపై ఫ్యాక్ట్‌చెక్ చేసి వాస్తవాలను వెల్లడించింది. "పాక్ అనుకూల సోషల్ మీడియా ఖాతాలు ఈ వీడియోను వ్యాప్తి చేస్తున్నాయి. ఇది పూర్తిగా నకిలీ వార్త. 'వార్ థండర్' అనే వీడియో గేమ్ ఫుటేజీని తీసుకుని మిగ్ కూలిపోయినట్లు ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి అసత్య కథనాల పట్ల అప్రమత్తంగా ఉండండి. కేవలం అధికారిక ఛానళ్ల నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించండి" అని పీఐబీ తన ఫ్యాక్ట్‌చెక్ ఖాతాలో పేర్కొంది. దీంతో పాక్ దుర్బుద్ధి మరోసారి బయటపడినట్లయ్యింది.

# ఫోన్ ఈఎంఐ చెల్లించలేదని.. యువకుడిని బందీగా చేసి, రక్తాన్ని విక్రయించి!



మొదటి పేజీ తరువాయి

ఫోన్ ఈఎంఐ చెల్లించలేదని ఓ యువకుడిని అపహరించిన ఇద్దరు వ్యక్తులు.. నాలుగు రోజులపాటు హింసించారు. అంతటితో ఆగకుండా బలవంతంగా బ్లడ్‌బ్యాంక్‌కు తీసుకెళ్లి అతడి రక్తాన్ని అమ్ముకున్నారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో వెలుగుచూసింది. నిందితులను అనికేత్ సింగ్ అలియాస్ కాకా (26), సుశాంత్ శర్మ (31)గా పోలీసులు గుర్తించారు. బాధితుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. నవల్‌కుమార్ అనే యువకుడు ఈఎంఐలో ఫోన్ కొనుగోలు చేశాడు. అయితే, వాయిదా కట్టలేదంటూ నిందితులు అతడిని కిడ్నాప్ చేశారు.

ఈ క్రమంలోనే నిందితులు తన కుమారుడిని నాలుగు రోజుల పాటు బందీగా ఉంచి, బలవంతంగా పనులు చేయించారని, దాడి కూడా చేశారని నవల్‌కుమార్ తల్లి తెలిపారు. అలాగే, అతడి నుంచి రక్తాన్ని సేకరించి విక్రయించారని ఆరోపించారు. ఈఎంఐ కట్టనందుకు గుణపాఠం చెప్పాలనే ప్లాన్‌లో భాగంగానే నవల్‌ను తమతో తీసుకెళ్లామని సుశాంత్ అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడిని నాలుగు రోజుల పాటు శుభమ్ సింగ్ అనే వ్యక్తి ఇంట్లో ఉంచి, పనులు చేయించారని.. అలాగే వాయిదా డబ్బు కూడా వసూలు చేశారని పేర్కొన్నారు. శుభమ్ సింగ్‌నూ అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు.. తృటిలో తప్పిన ?ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారులో పవర్ బ్యాంక్ ఒక్కసారిగా పేలడంతో కారు క్యాబిన్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా చింతపల్లి గ్రామ పరిసరాల్లో చోటుచేసుకుంది.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ప్రజాపాలన ఉత్సవాల్లో పాల్గొని జెండా ఆవిష్కరించేందుకు మహబూబాబాద్ కలెక్టరేట్‌కు ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ బయలుదేరారు. అయితే, చింతపల్లి వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో ఉన్న పవర్ బ్యాంక్ పేలడంతో ఒక్కసారిగా కేబిన్‌లో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన ఎమ్మెల్యే, సిబ్బంది వెంటనే వాహనం నుంచి బయటకు దిగడంతో ప్రమాదం తప్పింది. అయితే, డ్రైవర్‌కు మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి.

భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం పెద్దదిగా మారలేదు. అనంతరం ఎమ్మెల్యే మరో వాహనంలో మహబూబాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఆయన ప్రమాదం నుంచి తప్పించుకున్నారని తెలిసి అధికారులు, స్థానికులు, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, పవర్ బ్యాంక్ పేలడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# 'లెక్కలు చెప్పకుండా ఎదురుదాడి ఎందుకు?'

మొదటి పేజీ తరువాయి

అఫిడవిట్లలో భూముల వివరాలపై కేటీఆర్‌ను నిలదీసిన పొంగులేటి.. కేసీఆర్ ఆస్తులపై ప్రశ్నిస్తే.. కేటీఆర్‌కు ఎందుకంత ఉలికిపాటు?. 2004 అఫిడవిట్‌లో భూములు లేవు.. ఇప్పుడు వందల ఎకరాలు ఎలా?. అఫిడవిట్లలో నిజాలు రాశారా? ప్రజలను మోసం చేశారా?. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు.

పుట్టుకతోనే వందల ఎకరాలు ఉన్నాయన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ప్రశ్నలు సంధించిన పొంగులేటి.. అఫిడవిట్లలో ఒకటి.. మాటల్లో మరొకటా? అంటూ నిలదీశారు. తెలంగాణ ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత కేసీఆర్ కుటుంబానిదే. భూముల పెరుగుదలపై లెక్కలు చెప్పకుండా ఎదురుదాడి ఎందుకు? కేసీఆర్ కుటుంబ ఆస్తులపై సమగ్ర విచారణ జరపాలని పొంగులేటి డిమాండ్ చేశారు.

"అఫిడవిట్లలో పేర్కొన్న భూముల వివరాలను ప్రజల ముందు పెట్టాలి. కేటీఆర్ మాటలకు.. ఎన్నికల అఫిడవిట్లకు పొంతన ఉందా?. భూ ఆరోపణలపై కేటీఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా?. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా రాజకీయ విమర్శలా?" అంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు.

# పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలు విడుదల

మొదటి పేజీ తరువాయి

ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న, కానిస్టేబుల్ పోస్టులకు డిసెంబర్ 20న రాత పరీక్ష నిర్వహించనున్నట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. హోంశాఖ పరిధిలోని పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 7,437 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసు ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,77,064 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్టు తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఛైర్మన్ వి.వి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వివరించారు.

## సెప్టెంబర్ 19న కోదాడలో

# మెగా జాబ్ మేళా

మొదటి పేజీ తరువాయి

టాటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎల్అండ్‌టీ, రెడ్డీస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా, అపోలో, హెచ్‌ఎంటీ, ఎంఆర్‌ఎఫ్, ఎమిరేట్స్, ఫ్లిప్‌కార్ట్, కోటక్ మహీంద్రా బ్యాంక్, పేటీఎం వంటి సుమారు 300 ప్రముఖ కంపెనీలు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వస్తున్నాయని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్.

తాను చదువుకునే రోజుల్లో విద్యార్థిగా ఉన్నప్పుడు నిరుద్యోగుల కష్టాలను స్వయంగా అనుభవించానని... యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలోని కంపెనీలు స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని... సుమారు 20 వేల మంది నిరుద్యోగులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని అన్నారు మంత్రి ఉత్తమ్.

ఈ మెగా జాబ్ మేళా ద్వారా దాదాపు 3 వేల మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని అన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని... జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# 22ఏ పాపం బీఆర్ఎస్ సర్కార్ దే.. భూదోపిడిపై విచారణ చేస్తాం: పీసీసీ చీఫ్

మొదటి పేజీ తరువాయి

ఇక వీలైనంత త్వరగా డీసీసీల నియామకం చేపట్టనున్నట్లు చెప్పారు పీసీసీ చీఫ్. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ విదేశాలకు వెళితే ఆమె స్థానంలో కొత్త ఇంఛార్జి వస్తారని ఈ సందర్భంగా చెప్పారు.

మంత్రి వర్గ విస్తరణ అంశం అధిష్టానం చేతుల్లో ఉందన్నారు. మంత్రివర్గాన్ని విస్తరించాలా వద్దా అనేది సీఎం రేవంత్ ఇష్టమని ఈ సందర్భంగా చెప్పారు.

# భూ కబ్జా ఆరోపణలు అవాస్తవం: చంద్రశేఖర్ రెడ్డి



నానక్‌రామ్‌గూడలో భూ కబ్జా ఆరోపణలపై చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ వీడియో విడుదల చేశారు. "నానక్‌రామ్‌గూడలో నేను, సునీల్ కలిసి రైతుల దగ్గర చట్టబద్ధంగా 10 ఎకరాలు కొనుగోలు చేశాం. అందులో సునీల్ మూడు ఎకరాలు తీసుకున్నారు. భూమికి సంబంధించిన పత్రాలన్నీ మా వద్ద ఉన్నాయి. మంత్రీ కాస్మోసిస్ భవనం గేట్లు పగులగొట్టారని, సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించారన్న ఆరోపణలు అవాస్తవం. అక్రమంగా భూమిలోకి వెళ్లలేదు. మాపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తి అవాస్తవం" అని పేర్కొన్నారు. తనపై కేసు నమోదైన నేపథ్యంలో చంద్రశేఖర్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

# ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను విలీనం చేయాలి

**బీరప్పగుడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల భారీ ర్యాలీ**

**ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంకకు వినతిపత్రం సమర్పణ**

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిపై జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి ఆరోపణలు**

**అన్ని గ్రామాల విలీనానికి కృషి చేస్తానన్న కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:
ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. బీరప్పగుడి నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి చేరుకున్న నాయకులు, ప్రజలు కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం సమర్పించారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకురావాలని, ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను కోరారు.

మహేశ్వరం మండల గ్రామాల విలీనానికి డిమాండ్

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని గ్రామాలను అందులో విలీనం చేయాలనే డిమాండ్‌తో ఈ ర్యాలీ నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తమ గ్రామాలను తీసుకురావడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని నాయకులు, ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికే ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఒకే అభివృద్ధి పరిధిలోకి తీసుకురావాలని కోరారు. మహేశ్వరం మండలం హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉండటంతో పాటు, భవిష్యత్తులో అభివృద్ధి చెందే ప్రాంతంగా గుర్తింపు పొందుతోందని నాయకులు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగితే ఈ ప్రాంత ప్రజలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామాల విలీనంతో అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు మెరుగుపడతాయని వివరించారు.

ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారంటూ ఆరోపణలు

ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు చేశారు. ఫ్యూచర్ సిటీ వల్ల మహేశ్వరం ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపడే అవకాశం ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో మహేశ్వరం ప్రాంతంలో రహదారులు, రవాణా సౌకర్యాలు, విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లో అభివృద్ధి జరిగే అవకాశం ఉందని రఘుపతి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, ప్రజలు అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై రాజకీయ ఆరోపణలు కాకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చర్చ జరగాలని ఆయన కోరారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించి స్థానికంగా నెలకొన్న పరిస్థితులను కూడా ఆయన ప్రస్తావించారు. అభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకాలు కల్పించడం వల్ల ప్రజలకు నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. మహేశ్వరం మండలంలోని గ్రామాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒకప్పుడు ఫార్మాసిటీ ని రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఆమె ఇప్పుడు అదే ఫార్మాసిటీ రావాలి , ఫ్యూచర్ సిటీ పోవాలని ప్రజలను మభ్య పెడుతున్నారని, ఆమె గత 20 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ మహేశ్వరం ప్రాంతన్ని హైదరాబాద్ కి దగ్గరగా ఉన్న అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని జేఏసీ చైర్మన్ రఘుపతి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వాళ్ళకి చిత్త శుద్ధి ఉంటే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సహకరించాలని అన్నారు.

### స్థానిక సర్పంచ్‌లపై ఆరోపణలు

ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారంటూ కొందరు స్థానిక సర్పంచ్‌లపై కూడా వివిధ రాజకీయ నాయకులు, ప్రజ సంఘాల నాయకులు కూడా ఆరోపణలు చేశారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, అభివృద్ధి అవకాశాలను దూరం చేయకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ద్వారా మహేశ్వరం మండలంలోని గ్రామాలకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి గ్రామాలను విలీనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

### అన్ని గ్రామాల విలీనానికి కృషి చేస్తా: కేఎల్ఆర్

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఇటీవల తుక్కుగుడాలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మహేశ్వరం మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల్లో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలకు అవకాశం కల్పించేలా సంబంధిత అధికారులతో చర్చలు జరిపి మహేశ్వరం మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గురువారం భారీ ర్యాలీ నిర్వహించి కమిషనర్ శశాంకకు వినతిపత్రం అందజేసినట్లు వివరించారు.

### బీరప్పగుడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు భారీ ర్యాలీ

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, మహేశ్వరం మండలంలోని గ్రామాల విలీనానికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీ బీరప్పగుడి నుంచి ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం నాయకులు, ప్రజలు అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీలో మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి అన్ని గ్రామాలను విలీనం చేయాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజలకు వివరించారు.

కమిషనర్ శశాంకకు వినతిపత్రం

ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు, ప్రజలు మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరారు.

ప్రజల కోరికను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నాయకులు

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని గ్రామాల విలీనానికి సంబంధించిన డిమాండ్‌ను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశంగా నాయకులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి తమ మద్దతు ప్రకటించారు. ప్రజల సమస్యలు, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను వినతిపత్రం ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించాలని, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక గ్రామాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామాల విలీనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్, జేఏసీ ముఖ్య నాయకులు కర్నాటి మనోహర్, జగన్ రెడ్డి, ఐఎన్టీయూసి నియోజకవర్గ అధ్యక్షుడు నడికూడ శివ, శివగంగా దేవాలయ ఛైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు దేవేందర్ నాయక్, రాజు గొల్లురి, చెపంగి ప్రవీణ్, కార్యకర్తలు, ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐ జర్నలిజం పుస్తక రచయిత

**ముద్దం నరసింహస్వామిని సత్కరించిన ఎన్‌ఎఫ్‌ఎస్‌యూ వీసీ**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:
'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ మోడ్రన్ జర్నలిజం' పుస్తక రచయిత, సాంకేతిక జర్నలిజం నిపుణుడు ముద్దం నరసింహ స్వామిని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. జేఎం వ్యాస్ అభినందించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న ఎన్ఎఫ్ఎస్‌యూను సందర్శించిన తెలంగాణ జర్నలిస్టుల బృందంతో వైస్ డా. జేఎం వ్యాస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ స్వామి రాసిన పుస్తకాన్ని పరిశీలించిన డా. వ్యాస్.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ, జర్నలిజంలో వాటి వినియోగాన్ని విశ్లేషించిన తీరు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా ఈ పుస్తకంలోని 'మెటావర్స్' అధ్యాయం తమ విశ్వవిద్యాలయంలో బోధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముద్దం నరసింహ స్వామిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఐబీ ఐఐఎస్ అధికారిణి వర్గంటి గాయత్రి, తెలంగాణ జర్నలిస్టుల బృందం పాల్గొంది. జర్నలిజంలో కృత్రిమ మేధ, మెటావర్స్, డిజిటల్ సాంకేతికతల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాలపై రూపొందుతున్న పుస్తకాలు జర్నలిస్టులు, మీడియా విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగకరంగా ఉంటాయని డా. వ్యాస్ పేర్కొన్నారు.

ఫోరెన్సిక్ విద్య, పరిశోధనపై అవగాహన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో గుజరాత్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ జర్నలిస్టుల బృందం ఎన్ఎఫ్ఎస్‌యూను సందర్శించింది. విశ్వవిద్యాలయంలోని విద్య, పరిశోధన, శిక్షణ కార్యక్రమాలను డా. జేఎం వ్యాస్ వివరించారు. ఫోరెన్సిక్ సైన్స్, బిహేవియరల్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇన్వెస్టిగేషన్ విభాగాలపై అవగాహన కల్పించారు. అనంతరం జర్నలిస్టుల బృందం ఆధునిక ప్రయోగశాలలు, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్ మౌలిక వసతులను పరిశీలించింది.

## మైలార్‌గడ్డ హత్య కేసు ఛేదించిన పోలీసులు..

సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:
చిలకలగూడ మైలార్‌గడ్డలో ఇమ్మడి శ్రీనివాస్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో



భోలక్‌పూర్‌కు చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ అలియాస్ నిజాం (36) ను చిలకలగూడ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై చిలకలగూడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య శ్రీనివాస్ తన యాక్టివాపై సమీపంలోని వైన్ షాప్ కు వెళ్లాడు. రాత్రి 7.10 నుంచి 7.20 గంటల సమయంలో మైలార్‌గడ్డ రోడ్డుపై నిజాముద్దీన్ కత్తితో శ్రీనివాస్ పై దాడి చేసి పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ ను తొలుత ఆర్టిసి ఆసుపత్రికి, అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుమారుడు సుమన్ తో నిందితుడికి పరిచయం ఉండటంతో పాటు వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. షేర్ మార్కెట్ ట్రేడింగ్‌లో నష్టాల కారణంగా సుమన్ అప్పులు చేసి 2023 నవంబర్ లో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తనకు రావాల్సిన డబ్బు చెల్లించాలని నిజాముద్దీన్ డిమాండ్ చేయడంతో పాటు, ఆర్థిక వివాదంపై సివిల్ కేసు కూడా దాఖలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ పై దాడి జరిగినట్లు పేర్కొన్నారు. నిందితుడి నుంచి నేరానికి ఉపయోగించిన పదునైన వంకర కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిలకలగూడ ఎస్ హెచ్ ఓ వి. రామకృష్ణ, ఎస్ఐ జె. రాకేష్, వారి బృందాలు ఏసీపీ కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో, అదనపు డీసీపీ జె. నర్సయ్య నాయకత్వంలో దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి, తెలిపారు. ఆర్థిక, వ్యక్తిగత వివాదాలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## రోడ్డు భద్రతపై మార్కెట్ పోలీసుల అవగాహన..

సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17 :




గణేష్ సురక్ష సంకల్ప్-2026 లో భాగంగా గురువారం మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ జైల్‌ఖానా ప్రాంతంలోని గణేష్ మండపం వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండపం నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ఓ జి.రామకృష్ణ, సెక్టార్ ఎస్ఐ కె.మహేశ్వరి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.రజితా రెడ్డి, సహచరి సభ్యులు శివాని, శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 80 మంది భక్తులు, యువత, స్థానిక ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పండుగ సందర్భంగా వాహనదారులు, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

## వేయి స్తంభాల దేవాలయంలో వైభవంగా ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:
చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం నాలుగో రోజు పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.గురువారంఉదయం ప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో ఉత్తిష్ఠ గణపతికి



నవరసాభిషేకం, జలనారికేళాభిషేకం, కాకతీయుల కాలంనాటి ప్రాచీన కోనేరు గంగాజలంతో తీర్థ బిందాభిషేకం నిర్వహించారు.గణపతి సూక్త, మూల మంత్ర పఠనాలతో ఉత్తరేణి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్తిష్ఠ గణపతిని ఢుండి గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.మృణ్మయ ఉత్సవ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నంది వాహనంపై స్వామివారి వాహన సేవను నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, డమరుక నాదాలు, శంఖనాదాల మధ్య మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'ఓం గం గణపతయే నమః' అంటూ త్రికూటాలయం చుట్టూ వాహన సేవలో పాల్గొన్నారు.ఢుండి గణపతి ఆరాధనతో విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎదురయ్యే ప్రతిబంధకాలు, ఆటంకాలు తొలగి బుద్ధి, జ్ఞాపకశక్తి, మనోధైర్యం కలుగుతాయని, గణపతి ఆరాధన సకల విజయాలకు శ్రేయోదాయకమని వేదపండితులు తెలిపారు.యాగశాలలో లోకకళ్యాణార్థం గణపతి, నవగ్రహ, పంచసూక్త మంత్రాలతో వివిధ హోమద్రవ్యాలు, మోదక ద్రవ్యాలతో గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈరోజు పూజా కార్యక్రమాలకు తమిళనాడుకు చెందిన ఆర్కాట్ విజయరాజ్--విజయలక్ష్మి దంపతుల సౌజన్యంతో పింగిలి నవీన్--స్వాతి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు, బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సత్యమూర్తి--ఉమాదేవి దంపతుల సహకారంతో సుమారు 500 మంది భక్తులకు నిత్య అన్నదానం నిర్వహించారు. నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బొడిగే లక్ష్మీనారాయణ భాగవతార్ ఆధ్వర్యంలో హరికథా కాలక్షేపం నిర్వహించారు.పార్వతీ పరమేశ్వరుల తనయుడైన మహాగణపతి వృత్తాంతాన్ని హరికథ రూపంలో వివరించారు.హరికథను భక్తులు ఆసక్తిగా ఆలకించి, చాలా రోజుల తర్వాత హరికథ వినడం ఎంతో ఆనందంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఆలయ వైదిక కార్యక్రమాలను అవధాని మణికంఠ శర్మ, పానుగంటి ప్రణవ్, కాశీ విశ్వనాథ లింగాచారి, శ్రవణ్ కుమార్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు నిర్వహించారు. ఆలయ ఈఓ డి.అనిల్ కుమార్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## భద్రకాళి అమ్మవారి హుండీ ఆదాయం రూ.72.30 లక్షలు

**హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీ కూడా**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:
వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం హుండీలను గురువారం విప్పి లెక్కింపు చేపట్టగా రూ.72,30,387 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.ఈ మొత్తాన్ని హనుమకొండ కెనరా బ్యాంకు శాఖలో జమ చేసినట్లు పేర్కొన్నారు.హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీ కూడా లభించింది. ఇందులో 628 యూఎస్‌ఏ డాలర్లు, 5 కెనడా డాలర్లు, 110 యూఏఈ దిర్హామ్స్, 10 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్లు, 60 బ్యాంక్ ఆఫ్ అరేబియా మానిటరీ అథారిటీ కరెన్సీ, 10 యూరోలు ఉన్నట్లు అధికారులు





తెలిపారు.హుండీలో లభించిన మిశ్రమ బంగారం, వెండిని తిరిగి హుండీలో వేయనున్నట్లు పేర్కొన్నారు.హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జిల్లా పరిశీలకులు ఎన్. కవిత, దేవాలయ ఈఓ, ఏసీ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, శ్రీ లక్ష్మి శ్రీనివాస్, సేవా ట్రస్టుల ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో సుమారు 200 మంది సభ్యులతో పాటు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లానింగ్ బోర్డు చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి గురువారం ఉదయం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఈఓ, ప్రధానార్చకులు ఘనస్వాగతం పలికారు.పూజల అనంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మంచిర్యాల జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17**

జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జ్ఞాన భారతం సంబంధిత జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి భద్రపరచే ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, మఠాలు, పరిశోధనా సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, చారిత్రక ప్రాధాన్యత కలిగిన మాన్యుస్క్రిప్ట్‌లను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గుర్తించి భద్రపరిచే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న అరుదైన గ్రంథాలు, పాత పత్రాలు, తాళపత్ర గ్రంథాల సమాచారాన్ని అధికారులకు అందించాలని తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, నాగరికత సంబంధిత గ్రంథాలు, ఇన్స్క్రిప్షన్స్ , శిలా శాసనాలు





సంబంధిత పత్రాలు ఎవరి దగ్గరైనా ఉన్నట్లయితే జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సంబంధిత కళాశాలల విద్యార్థులకు జ్ఞాన భారతం కార్యక్రమం సంబంధించి అవగాహన కల్పించి, జిల్లాలోని మారుమూల ప్రాంతాల సంబంధిత గ్రంథాలు ఏమైనా ఉన్నట్లయితే వారి ద్వారా సేకరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పురాతన దేవాలయాలు, మసీదులు, చర్చిలలో అందుబాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలను కుల, మత, వర్గ భేదాలకతీతంగా సమాచారాన్ని అందించాలని, సంబంధిత పత్రాలను డిజిటలైజేషన్ చేసి భద్రపరచడం జరుగుతుందని, తద్వారా జిల్లా చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, సంప్రదాయాలు, స్థానిక వారసత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటేందుకు జ్ఞాన భారతి కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను శాస్త్రీయ పద్ధతులలో డిజిటలైజేషన్ చేసి, వాటి సమాచారాన్ని రక్షించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కేంద్రీకృత ప్రదేశంలో భద్రపరిచి, కేంద్రీకృత డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతం జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమాలు





ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అమనగల్ మున్సిపాలిటీ ప్రరీదిలోని శ్రీ భక్త మార్కెండెయ భజన మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.

అమనగల్ లో అన్ని వినాయక మండపాలను సందర్శిస్తూ, ప్రతిరోజూ ఒక్కో వినాయక మండపం వద్ద భజన కార్యక్రమాన్ని నిర్వహించాలనే గొప్ప సంకల్పంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము.

ఈ సంవత్సరం శ్రీ భక్త మార్కెండేయా దేవాలయంలో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ప్రస్తుతం భజన సంప్రదాయం క్రమంగా కనుమరుగవుతున్న పరిస్థితుల్లో, ప్రతి ఒక్కరికీ భజనలు నేర్పాలి, ప్రతి ఒక్కరినీ భజనల్లో భాగస్వాములను చేయాలి, మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి అనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళు న్నాము.

ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడి రేపటి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరం చెడు వ్యసనాలకు, చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములమవుదాం.

పాశ్చాత్య సంస్కృతికి దూరంగా ఉంటూ, మన భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు మరియు భక్తి మార్గాన్ని కాపాడుకుందాం. ప్రతి గ్రామంలోనూ భజన కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తి శబ్దాలతో మన ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుదాం.

శ్రీ భక్త మార్కెండెయ భజన మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనది,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17**

సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భారతీయ పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాలలో విశ్వకర్మను దైవ శిల్పిగా, నిర్మాణకర్తగా గౌరవిస్తారని తెలిపారు. అనేక దివ్య నిర్మాణాలు, ఆయుధాలు, నగరాలు, శిల్పాలను రూపొందించినవారిగా పురాణాలలో విశ్వకర్మ ప్రస్తావన ఉందని, భారతీయ శిల్పకళ, వాస్తుకళ, నిర్మాణ నైపుణ్యాల సంప్రదాయానికి ప్రతీకగా భావిస్తారని తెలిపారు. విశ్వకర్మ సమాజానికి చెందిన వృత్తిదారులు వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, కంచరి, శిల్పకళ తదితర సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి అవసరమైన






వస్తువులు, పనిముట్లు, నిర్మాణాలు, కళాఖండాలను రూపొందిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నిర్మాణ రంగంతో పాటు వివిధ వృత్తులు, కళలు కాలానుగుణంగా ఎంతో అభివృద్ధి చెందాయని, నేటి తరం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని తెలిపారు. సంప్రదాయ కళలు, వృత్తులను పరిరక్షించడంతో పాటు కొత్త కళలు, నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు వంటి సాంకేతిక, వృత్తి విద్యా సంస్థల ద్వారా అందిస్తున్న శిక్షణా అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.డి.సి.పి. ఏ. భాస్కర్, మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో వివిధ వృత్తుల వారి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మ వృత్తిదారుల పాత్ర అభినందనీయమని తెలిపారు.అనంతరం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు భరోసా



**తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన లిరాసులపల్లి స్వప్నకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ లిలిగోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.25,000ల చెక్కును లి ఈరోజు కల్వకుర్తిలో వారి కుటుంబ సభ్యుడు ముత్యాల నరేష్‌లికు అందజేశారు.

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారికి ఎంతో కొంత భరోసాను కల్పిస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లికల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు బోజిరెడ్డి, సురేష్, నాయకులు మాధవ రెడ్డి, కరోనా ఖాదర్‌లి తదితరులు పాల్గొన్నారు.

# దేవత్‌పల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17**

దేవత్‌పల్లి: గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముదిగొండ ఏసు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలన అందించడం, సర్వజన హితం కోసం కృషి చేయడం ప్రజా ప్రభుత్వ అభిమతమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదిగొండ ఏసు, ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ, వార్డు సభ్యులు రేణుక (ఎల్లయ్య), గౌతమి (రాఘవాచారి), వెంకటయ్య, రమణయ్య, అలివేలు, ఫీల్డ్ ఆఫీసర్ ఈదయ్య,గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఆమనగల్లులో రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి: కత్తి రవీందర్ రెడ్డి



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17**

నాంపల్లి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కత్తి రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలన అందించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణను మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులు మహిళలు యువత పేదలు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజాపాలనకు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ సర్వజన హితం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.

# జైపూర్ లో చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలన,

**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17**



జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత సామాజిక భద్రత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను గురువారం రోజున జైపూర్ ఎంపీడీఓ శ్రీపతి బాపు రావు, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ, దరఖాస్తుదారుల వివరాల ధృవీకరణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అర్హులైన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని

# మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17
నెల్లూరు పార్లమెంటు పరిధిలోని మాదిగ సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ, మాదిగ సోదరులకు ఇచ్చిన మాటకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి ఈ కార్యక్రమానికి హాజరైనట్లు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం'లో ఎంపీ వేమిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుందామని ఇచ్చిన మాట ప్రకారమే ఈ కార్యక్రమానికి హాజరైనట్లు వెల్లడించారు.

**తెలుగుదేశం పార్టీతోనే మాదిగల ప్రయాణం**



ఎన్టీఆర్ హయాం నుంచీ మాదిగ సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీతోనే నిలబడిందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే మాదిగ సామాజిక వర్గానికి నిజమైన మేలు జరిగిందని అన్నారు. మాదిగ వర్గానికి చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వస్తే ఎవరూ చిన్నచూపు చూడకూడదని, వారికి ఆప్యాయంగా సాయం చేయాలని చంద్రబాబు తరచూ చెబుతుంటారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో కూడా తెలుగుదేశం పార్టీకి మాదిగ సోదరుల సహకారం ఎంతో గొప్పదని పేర్కొన్నారు.
సమ్మేళనంలో పలువురు నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. సమస్యలకు సంబంధించిన వివరాలతో ఈ నెల 23వ తేదీ సాయంత్రం తనను కలిసి రిప్రజెంటేషన్ అందిస్తే, వాటిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కలిసి ముగ్గురు ప్రజాప్రతినిధులం సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మాదిగ సోదరులు ఇదే ఆదరాభిమానాలను కొనసాగిస్తూ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## దౌత్యవేత్తకు దీపంతో ఆశీర్వాదం..!

**•లాంగ్ లీవ్ మోది నినాదాలతో కూటమి శ్రేణులు ..!**

త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17
దేశం గౌరవించ తగిన గొప్ప దౌత్యవేత్త, దార్శనీకులు భారత ప్రధాని నరేంద్ర మోడీజీ సంపూర్ణ ఆయుష్షుతో జీవితకాలం జీవించాలని కూటమి శ్రేణులు నినదించాయి. గురువారం మాచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా మోడీజీ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ.. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు చిరు దీపాలను వెలిగించారు. 76 దీపాలను వెలిగించి .., మోడీ బలమైన నాయకత్వాన్ని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, యాగంటి మల్లికార్జునరావు, యేనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికఖార్జునరావు, రాజుబోయిన మధు యాదవ్, కాశీపతి, క్రాంతి కుమార్, యేచూరి సురేష్, గుమ్మడి నాసరయ్య, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ, మున్నా రాంబాబు యాదవ్, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## వర్కాల గ్రామంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17
చింతపల్లి మండలం వర్కాల గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ పోషణ మాసం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొని పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ, గర్భధారణ నుంచి చిన్నారుల ఎదుగుదల వరకు సమతుల పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. రక్తహీనత నివారణ, తల్లిపాల ప్రాముఖ్యత, పరిశుభ్రత, పిల్లలకు సమయానికి పౌష్టికాహారం అందించడం వంటి అంశాలపై వివరించారు. ప్రతి కుటుంబం పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తల్లి--శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుణ్యాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, వర్జమ్మ, ఆశా కార్యకర్తలు ఆశా, జ్యోతి పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## జ్ఞానసాయికి ప్రత్యేక పూజలు

త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17
మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో గురువారం వేకువజామున స్వామివారికి విశేషాభిషేకాలను వేద పండితులు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులను అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.



## మొక్క నాటితేనే భవిష్యత్తు భద్రం: ఎమ్మెల్యే బాలునాయక్

**•పోలేపల్లి--రాంనగర్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎమ్మెల్యే బాలునాయక్ పిలుపు**





త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17
భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.చింతపల్లి మండలం పోలేపల్లి--రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వనమైసమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చదనం పెంపొందితే వాతావరణ సమతుల్యత కాపాడబడుతుందని, చెట్లు కాలుష్యాన్ని తగ్గించి ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని తెలిపారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలని, ప్రతి గ్రామంలో ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాటావత్ హరినాయక్, దొంతమోని యాదమ్మ, మాస భాస్కర్, దొంతినేని వెంకటేశ్వరరావు, సిద్దగోని కృష్ణ గౌడ్, కొప్పుల జంగయ్య, నేనావత్ జవహర్ లాల్, నేనావత్ వసంత్ నాయక్, ఉప్పు శ్రీశైలం, కేతావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సింగరేణి డిస్పెన్సరీని మండల తహసిల్దార్ సతీష్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి సందర్శించి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు అనువైన స్థలం కోసం సింగరేణి సంస్థకు చెందిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్

త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17
బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్ నియమితులయ్యారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్



రయాగ అరుణ్ కుమార్ సమక్షంలో వరుణ్ కుమార్‌కు ఈ నియామక బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా బీసీ యువత సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని నాయకులు సూచించారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ నాయకత్వానికి కళ్యాంకర్ వరుణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ యువజన విభాగం నాయకుడు భాస్కర్‌తో పాటు పలువురు రాష్ట్ర స్థాయి బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ

**•బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**•మోదీ జన్మదినం సందర్భంగా:శివాలయంలో ప్రత్యేక పూజలు**

త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం ఆనాటి రజాకార్ల అరాచకాలు, ప్రజలపై జరిగిన అక్రమాలు, తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన పోలీస్ చర్య ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, హక్కులు, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, యువతకు ఈ చారిత్రక విషయాలను వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు.మోదీ జన్మదిన వేడుకలు అనంతరం భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలకు పండ్లను పంపిణీ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ గారు దేశ అభివృద్ధి, ప్రజాసేవలో చేస్తున్న కృషిని గుర్తుచేసుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఎల్కతుర్తి శివాలయంలో ప్రత్యేక పూజలు తదుపరి ఎల్కతుర్తి శివాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, దేశం మరింత అభివృద్ధి చెందాలని శివుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మహిళా మోర్చా నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు కుడుతాడి చిరంజీవి, పల్లెపాటి మధుకర్. మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చీదురాల వెంకటేష్, , ఉపాధ్యక్షులు అభిరు శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, కడారి ప్రసాద్, కానుకుంట్ల రమణాచారి, కార్యదర్శులు కోడం రమేష్, చిర శ్రీనివాస్, మాటూరి విద్యాసాగర్.హింగే దేవరావు.సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, మూషిక వెంకటేష్, ఆడెపు శ్రీవర్ధన్, నాంపల్లి అశోక్, సల్వాల కిరణ్, దండ దేవేందర్ రెడ్డి, ఎడ్ల రఘోతం రెడ్డి, ఠాకూర్ శామ్ సింగ్, నార్లగిరి వెంకటేష్.సుఖినే సుధాకర్, కొమ్మిడి లచ్చిరెడ్డి, మంతుర్తి సమ్మయ్య, పోలు భిక్షపతి, ఉడుత సూర్యనారాయణ, మాజీ సర్పంచులు బూర్గుల రామారావు, భాస్కరరావు, కొమ్మిడి నిరంజన్ రెడ్డి,చల్ల రవీందర్ రెడ్డి.తక్కల్లపల్లి సంపత్ రావు, గణబోయిన నాగరాజు, పోలు నరేష్, చందా రామకృష్ణ, నార్లగిరి వెంకటేష్.గొర్రె ప్రవీణ్, సాతూరి ప్రభాకర్, చీరాల రంజిత్, ఎన్. మాధవరావు, మాచర్ల తిరుపతి, నారెడ్ల శంకర్, సతీష్, నగేష్, కిరణ్, నమ్మిండ్ల ప్రవీణ్, సందేలా మధు, వడ్లకొండ రమేష్, గూడెం నాగరాజు, వెల్దండి రాజేందర్, పోలు శివ, జేయందర్, గూడెల్లి శ్రీనివాస్. బొజ్జ కృష్ణం రాజు.మడిపల్లి కొమురయ్య.తదితరులు పాల్గొన్నారు.మహిళా మోర్చా నాయకులు,మమతా, స్వాతి, కడారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్యంపై అవగాహన అవసరం...

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17

ఆరోగ్యంపై అవగాహన అవసరమని కొతవరం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ భవాని అన్నారు. గురువారం మండలంలోని ఉలవలపూడిలోని బంగారు కుటుంబాల వారికి ఆరోగ్య అవగాహన సమావేశాన్ని ఆమె నిర్వహించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పీ4 ప్రాజెక్ట్‌లో భాగంగా బంగారు కుటుంబాల ఆరోగ్య అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ మాధవి విచ్చేసి కుటుంబ సభ్యులకు ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. పోషకాహారం మరియు సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. పిల్లలు, గర్భిణీలు మరియు



బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కాలానుగుణంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పరిశుభ్రమైన తాగునీరు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ



ఆరోగ్య అవగాహన సమావేశం ద్వారా బంగారు కుటుంబాలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించేలా ప్రోత్సహించడం జరిగింది. ఏఎన్‌ఎమ్ ప్రభావతి, ఆశా వర్కర్లు మౌనిక, ఇందిర, అంగన్‌వాడీ టీచర్ శారద, మాజీ సర్పంచ్ పామర్తి కన్య భాస్కరరావు, నీటి సంఘ అధ్యక్షుడు శ్రీరామమూర్తి, బంగారు మిత్ర దుర్గా భవాని హాజరయ్యారు.

# ::ఏడాదిలో శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధి అమోఘం...

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17

ఏడాది కాలంలోనే ఆ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ధర్మకర్తలు మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన అభివద్ధిని అమోఘంగా చేశారని ఆ ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. చైర్మన్ మోహన్ పాలకవర్గం ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం ఆలయాభివద్ధిపై ఆయన విలేకరులతో మాట్లాడారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహాయ సహకారాలతో షాపింగ్ కాంప్లెక్స్ 2లో 14 షాపులతో , షాపింగ్ కాంప్లెక్స్ 3లో 8 షాపులతో నిర్మాణం నిర్మించినట్లు చైర్మన్ మోహన్ తెలిపారు. జల ప్రసాదానికి షెడ్డు దాతల సహాయ సహకారాలతో నిర్మాణాలు, తన సొంత సొమ్ముతో రావి



చెట్టు చుట్టూ చపటా నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. కాళ్లు, చేతులు శుభ్రపరచుకోవడానికి కుళాయిల ఏర్పాటు, రూ.కోటితో దేవస్థానం మరియు సిజిఎఫ్ నిధులతో కాలక్షేప మండపం నిర్మాణం జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ వారిచే రూ.15లక్షలతో ఆడవారికి మరియు మగవారికి మరుగుదొడ్లు నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి శుక్రవారం కూడా వందలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ఆరంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముగం ఆంజనేయులు, కళ్లేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్ర రావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామల దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఊస్తేల కోటేశ్వరమ్మ, వీర వెంకట నాగ లీలా శేఖర్, పెన్నేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అవతారం ఎత్తిన విలేజ్ క్లినిక్

- కాళీపట్నం వెస్ట్ లో 104 సేవలు పడకేశయా?
- కాళీపట్నం వెస్ట్‌లో గాడితపుతున్న గ్రామస్తులు ఆరోగ్యం
- వైద్య సేవలు అందించాల్సిన విలేజ్ క్లినిక్ పరిస్థితిపై ఆరోపణలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17

మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్ గ్రామం లో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ ఇప్పుడు బార్ అవతారం ఎత్తిందనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించాల్సిన క్లినిక్ ప్రాంగణంలో మద్యం కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలు అందాల్సిన



చోటు మద్యం త్రాగడానికి అనువైన ప్రదేశం గా మారిందా లేదా వినియోగం జరుగుతున్నట్లయితే అది ప్రజలకు ఇబ్బందికర పరిస్థితిగా మారుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితి నేపథ్యంలో కాళీపట్నం గ్రామంలో 104 గ్రామ వైద్య సేవలు పడక వేశాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు వైద్యం కోసం వచ్చే ప్రాంతంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏది?**

విలేజ్ క్లినిక్ నిర్వహణ వినియోగంపై సంబంధిత



అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు. క్లినిక్ ప్రాంగణాన్ని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారా? మద్యం విక్రయాలు జరుగుతున్నాయా? మద్యం త్రాగడానికి కేంద్రం గా మారిందా అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఉద్దేశించిన వైద్య సదుపాయాలు సక్రమంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా కార్యకలాపాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# క్షేత్రస్థాయిలో వీఆర్‌ఏలను మరచిన సర్కార్...




- రెండు రోజులుగా సమ్మెబాటలో గ్రామ రెవిన్యూ సహాయకులు...
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం....
- గుడివాడ డివిజన్‌లో పోరాట బాటలో 450మంది వీఆర్‌ఏలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17

రెవిన్యూ శాఖలో నీటిపన్ను వసూలు నుంచి ధవ పత్రాల ధవీకరణ వరకు క్షేత్రస్థాయిలో ముఖ్య భూమిక పోషించేది కేవలం గ్రామ రెవిన్యూ సహాయకులే. కాని వారిని వారి కోర్కెలను పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వ పాలనలో పక్కన పెట్టేశారు. దీనితో ఆ వీఆర్‌ఏలు తమ కోర్కెల





సాధనకై రెండు రోజులుగా సమ్మెబాట పట్టారు. కాని కూటమి ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. గుడివాడ డివిజన్‌లో పోరాట బాటలో 450మంది వీఆర్‌ఏలు ఉన్నారు. తమ కోర్కెలను తీర్చాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నా...దున్నపోతు మీద వాన పడ్డట్లుగా ప్రభుత్వ పాలకులు మాత్రం పట్టించుకున్న పాపం లేదు.

డిమాండ్లు ఇవి...

-- తమ గౌరవ వేతనాన్ని రూ.10,500నుంచి రూ.21వేలకు పెంచాలి.

-- అర్హులైన వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా జీఓ నెంబర్ 13, సీనియార్టీ ప్రకారం ఇంటర్ విద్యార్హతతో పదోన్నతులు కల్పించాలి.

-- వద్ధాప్యంలో ఉన్న వీఆర్‌ఏల స్థానే వారి వారసులకు ఆ పదవుల్లో స్థానం కల్పించాలి.

-- వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేయాలి.

-- నామినీగా పని చేస్తున్న వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

-- కారుణ్య నియామకాలు చేపట్టాలి.

మా సమస్యలు పట్టించుకోరా?

-- ఉడుముల రవికిరణ్, గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు

వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. మా రాష్ట్ర వీఆర్‌ఏల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రెండు రోజులుగా ఈ సమ్మె బాటను పట్టాం. మా సమస్యలను తీర్చటంలో ప్రభుత్వం కావయాపన చేసే కొద్దీ ఉద్యమం తీవ్ర తరం చేస్తాం. క్షేత్ర స్థాయిలో సేవలు అందించే వీఆర్‌ఏలకు ఉద్యమించే పోరాట పటిమ కూడా ఉంది.

మావన్నీ న్యాయమైన కోర్కెలే...

-- వేముల చార్లిస్ ఫిన్నీ, వీఆర్‌ఏల సంఘ గుడ్లవల్లేరు మండల నాయకుడు


ప్రభుత్వాన్ని మా వీఆర్‌ఏలు కోరేవన్నీ న్యాయమైన కోర్కెలే. కాని పట్టించుకున్న పాపం లేకపోయింది. రెండు రోజులుగా సమ్మె చేస్తున్నా...పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా తమ న్యాయమైన కోర్కెలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి మా రాష్ట్ర నాయకత్వం సిద్ధంగా ఉంది.

# అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

- విశిష్ట అతిథిగా హాజరైన మాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కయ్య బుట్టి
- నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎం. శివయ్య
- మాజీ అడిగొప్పుల గ్రామ ఉప సర్పంచ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17

మాచర్ల నియోజకవర్గ పరిధిలో గల దుర్గి మండలం



అడిగోప్పుల గ్రామంలో అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో గురువారం నాడు గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన సభ్యులు , అంబేద్కర్ వాదులు కలిసి నిర్వహించారు. ముందుగా ఆ గణేష్ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఆ గణేష్ విగ్రహానికి హారతులతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్ద స్థాయిలో మహిళలు భారీగా పాల్గొని ఉత్సాహభరితంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోశయ్య, రవి, శౌరి, వెంకటనారాయణ తోపాటు తో పాటు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అత్యంత ఉత్సాహభరితంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో యువకులు ఎంతో ఘనంగా నిర్వహించారు.

## ఉద్యానవన శాఖ, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన మెగా ఆయిల్ ఫాంటేషన్ కార్యక్రమం





పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ అమ్మినేని జ్వాలా ప్రసాద్ మరియు అధికారులు నందిగామ మండల పరిధిలోని చందాపూరం గ్రామంలో గురువారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద్యానవన శాఖ, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి (ఇసూ) శ్రీ బాలాజీ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ అమ్మినేని జ్వాలా ప్రసాద్ ,హార్టికల్చర్ ఆఫీసర్ (సూ)శ్రీ వరూధిని , పతంజలి కంపెనీ డీజీఎం శ్రీ వీరేంద్రనాథ్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటల స్థానంలో దీర్ఘకాలికంగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని, మండలంలో ఈ సాగును విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.

అనంతరం పతంజలి కంపెనీ డీజీఎం వీరేంద్రనాథ్ చౌదరి రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు కంపెనీ తరపున పూర్తి సాంకేతిక సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. తోటల యాజమాన్యానికి అవసరమైన డ్రిప్ పరికరాలు, ఇతర సామాగ్రిని సకాలంలో అందజేసి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పతంజలి కంపెనీ మేనేజర్లు సత్య శరత్ , కంపెనీ ప్రతినిధులు, రైతు నాయకులు అప్పారావుతో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా దీపం అభియాన్‌లో ఘనంగా దీప ప్రజ్వలన

**ప్రధాని మోదీకి దీపాశీస్సులు అందించిన ఆలయ అర్చకులు**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న లి‘ఆశా దీపం అభియాన్’లిలో భాగంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలను వెలిగించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ పశుపతినాథ్ స్వామిని ప్రార్థించారు. దేశం శాంతి, సౌభాగ్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆశా దీపం అభియాన్‌లో భాగంగా వెలిగించిన దీపం ఆశకు, సానుకూలతకు, ప్రజా సంక్షేమానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజంలో సేవా భావం, దేశభక్తి, ఐక్యతను పెంపొందించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన, ఋషి, కడెం రమేష్, ఆడెపు శ్రీ వర్ధన్, లక్ష్మణరావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం సెప్టెంబర్ 18,2026

www.trinetnews.com

## నటితో ఎంగేజ్‌మెంట్ క్యాన్సిల్.. ఇన్‌స్టా మొత్తం క్లీన్ చేసిన పృథ్వీషా





భారత యువ క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. నటి ఆకృతి అగర్వాల్‌తో అతడి నిశ్చితార్థం రద్దయ్యింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఆకృతి ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది. మరోవైపు, ఆమె ఈ పోస్ట్ పెట్టిన కాసేపటికే పృథ్వీషా .. తన ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు మొత్తం పోస్టులను తొలగించడం గమనార్హం.

టాలీవుడ్ నటి ఆకృతి అగర్వాల్‌తో మార్చి 8న పృథ్వీ షా ఎంగేజ్‌మెంట్ (ౡతీఠ్ప్రజఱ ాష్ట్రుష జుఅస్త్రుస్త్రవఎవత్)జరిగింది. అందుకు సంబంధించిన ఫొటోలు వీరిద్దరూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే, ఈ నిశ్చితార్థాన్ని రద్దు చేసుకుంటున్నట్లు తాజాగా ఆకృతి ప్రకటించింది. "భవిష్యత్తుకు సంబంధించి మా ఇద్దరి లక్ష్యాలు, పరిస్థితులు విభిన్నంగా ఉన్నాయి. మాకు ఒకరిమీద ఒకరికి ప్రేమ ఉన్నప్పటికీ.. మా దారులు వేరని, ఇక కలిసి ప్రయాణించలేమని అర్థమైంది. బాధ్యతలు, మా చుట్టూ ఉన్న పరిస్థితుల దృష్ట్యా మేం విడి విడిగా ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతను అందరూ గౌరవించాలని ఆకాంక్షిస్తున్నా. మా నిర్ణయం వెనుక ఎలాంటి ఊహాగానాలు, అసత్య ప్రచారాలు చేయొద్దని కోరుతున్నా" అని ఆకృతి అగర్వాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది.

ఈమె ప్రకటన వెలువడిన కాసేపటికే.. పృథ్వీ షా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులన్నీ అదృశ్యమయ్యాయి. ఒక్క 2016 నాటి పోస్ట్ మినహా అన్నింటినీ తొలగించాడు. "నిన్ను నువ్వు పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేనంత వరకు పని చేయి" అనే అర్థంతో ఉన్న పోస్ట్ మాత్రమే ఉంచాడు. అయితే, నిశ్చితార్థం రద్దు గురించి మాత్రం పృథ్వీషా ఇంకా స్పందించలేదు.

ఈ ఏడాది జులైలో వీరి బ్రేకప్ గురించి వార్తలు వచ్చాయి. "నేను మోసపోయా. అతడితో కలిసి జీవితంలో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నాక ఇదంతా నమ్మలేకపోతున్నా. అతడి గురించి సామాజిక మాధ్యమాల్లో చూసిందంతా నిజమే. వదంతులన్నీ వాస్తవమే" అంటూ ఆ మధ్య ఆకృతి ఓ పోస్ట్ చేసింది. అందులో పృథ్వీషా పేరును ఆమె ప్రస్తావించనప్పటికీ.. వీరిద్దరి మధ్య బ్రేకప్ జరిగినట్లు ప్రచారం జరిగింది. అయితే, నాడు ఆ వార్తలను ఆకృతి ఖండించింది. తన స్నేహితులను ఉద్దేశించే ఆ పోస్ట్ చేశానని, కాబోయే భర్తతో తాను చాలా సంతోషంగా ఉన్నానని నాడు ఆమె చెప్పింది. ఇప్పుడు రెండు నెలలు తిరగకుండానే.. నిశ్చితార్థాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ఆమె ప్రకటించడం గమనార్హం. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా పాపులర్ అయిన ఆకృతి.. ఈ ఏడాది విడుదలైన 'త్రిముఖ' సినిమాలో నటించింది.

# అభిషేక్ వీర విహారం..

## అఫ్గాన్‌తో మూడో టీ20లో భారత్ ఘన విజయం





దిల్లీ: అఫ్గానిస్థాన్‌తో జరిగిన మూడో టీ20లో భారత్ 127 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌ను టీమ్ఇండియా (ఴముఎ ×అంఱఖు) క్లీన్‌స్వీప్ చేసింది. అభిషేక్ శర్మ 108 (34 బంతుల్లో), సంజు శాంసన్ 50 (35 బంతుల్లో) అదరగొట్టడంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 221/7 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో అఫ్గాన్ 14.1 ఓవర్లలో 94 పరుగులకే కుప్పకూలింది. ఇబ్రహీం జద్రాన్ (25) టాప్ స్కోరర్. అజ్మతుల్లా ఒమర్జాయ్ 17, రహ్మనుల్లా గుర్బాజ్ 15, నూర్ ఉల్ రెహ్మాన్ 11 పరుగులు చేశారు. భారత బౌలర్లలో నితీశ్ రెడ్డి ఒకే ఓవర్లో మూడు వికెట్లు పడగొట్టాడు. రవి బిష్ణోయ్ 3, అక్షర్ పటేల్ 2, బుమ్రా, యశ్ ఠాకూర్ ఒక్కో వికెట్ తీశారు.

అఫ్గాన్‌తో మూడో టీ20లో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 221/7 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 108 (34 బంతుల్లో), సంజు శాంసన్ 50 (35 బంతుల్లో) అదరగొట్టారు. శ్రేయస్ అయ్యర్ (29), శివమ్ దూబె (14), ఇషాన్ కిషన్ (10), అక్షర్ పటేల్ (5లి), తిలక్ వర్మ (2), నితీశ్ రెడ్డి (1) పరుగులు చేశారు. అఫ్గాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ 2 వికెట్లు, అబ్దుల్లా అహ్మద్జాయ్, రషీద్ ఖాన్ చెరో వికెట్ తీశారు.

అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న మూడో టీ20లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ (ూఎప్త్రఱంప్త్రవని ాష్ట్రుతీఝ) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. 30 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. ఇందులో 96 పరుగులు .. 10 సిక్సులు, 9 ఫోర్ల రూపంలోనే రావడం గమనార్హం. మొత్తంగా అంతర్జాతీయ టీ20ల్లో ఇది మూడో ఫాస్టెస్ట్ సెంచరీ. తొలి రెండు స్థానాల్లో వరుసగా ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ (27 బంతులు), టర్కీకి చెందిన ముహమ్మద్ ఫహాద్ (29 బంతులు) ఉన్నారు. భారత జట్టు పరంగా చూస్తే ఇది ఫాస్టెస్ట్ సెంచరీ. అంతకు ముందు 2017లో రోహిత్ శర్మ శ్రీలంకతో మ్యాచ్‌లో 35 బంతుల్లో సెంచరీ చేశాడు.

**పవర్ ప్లే రికార్డు కూడా...**

అదే విధంగా టీ20 పవర్ ప్లేలో అత్యధిక పరుగుల రికార్డును అభిషేక్ శర్మ- సంజు శాంసన్ జోడీ బద్దలుకొట్టింది. తొలి ఆరు ఓవర్లలో 100 పరుగులు చేసింది. భారత టీ20 క్రికెట్‌లో ఇదే అత్యధికం. 2025లో ఇంగ్లాండ్‌పై చేసిన 95/1 ఇప్పటివరకు మన టాప్ పవర్ ప్లే స్కోర్. మొత్తంగా చూస్తే.. ఈ రోజు పవర్‌ప్లేలో సాధించిన స్కోరు మూడో అత్యధికం. తొలి రెండు స్థానాల్లో 113/0, 102/0 ఉన్నాయి.

## కుర్రాళ్లతో మెస్సి పోటీ.. 'బాలెన్ డి ఓర్' అవార్డు లిస్ట్ రెడీ.. ఎలా ఎంపిక చేస్తారంటే?

ఫుట్‌బాల్ ఆటలో వ్యక్తిగత విభాగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పురస్కారం బాలెన్ డి ఓర్ .. ఈ ఏడాదికి గానూ ఈ అవార్డును నెగ్గేదేవరనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే 30 మందితో కూడిన జాబితా తయారైంది. ఇటీవలే అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన లియోనెల్ మెస్సి (ాఱశీఅవశ్రీ వీవంఱ) మళ్లీ పోటీ పడుతున్నాడు. ఇప్పటికే అతడు ఎనిమిది సార్లు ఈ అవార్డును సొంతం చేసుకుని రికార్డు సృష్టించాడు. అయితే, ఈసారి స్పెయిన్ సంచలనం లామినె యమాల్.. ఫ్రాన్స్ ఆటగాడు ఎంబాపె, నార్వే యోధుడు ఇర్లింగ్ హాలాండ్, బ్రెజిల్ స్టార్ విన్సియస్ జూనియర్.. వంటి ప్లేయర్లు కూడా రేసులో ఉన్నారు. మరి ఈ పురస్కార విజేతను ఎలా ఎంపిక చేస్తారు? ఎంత ప్రైజ్‌మనీ ఇస్తారో ఓ లుక్కేద్దాం..

అగార్కర్ పదవీకాలం పొడిగింపు లేనట్లేనా? రేసులోకి ఐపీఎల్ విజేతలు!

ఇదీ ప్రాసెస్

ప్రముఖ ఫుట్‌బాల్ మ్యాగజైన్ 'ఫ్రాన్స్ ఫుట్‌బాల్' తొలుత 1956లో ఈ అవార్డును ఇవ్వడం మొదలుపెట్టింది. ప్రస్తుతం యూఈఎఫ్ఏ భాగస్వామ్యంతో దీన్ని ఏటా అందిస్తున్నారు.

ఈసారి లండన్ వేదికగా అక్టోబర్ 26న జరిగే వేడుకలో విజేతను ప్రకటిస్తారు. ఇందులో ఫిఫా పాత్రేమీ ఉండదు. ఇక్కడ ప్లేయర్లు, అభిమానులు లేదా ఆయా దేశాల ప్రతినిధులెవరూ ఎంపిక ప్రక్రియలో పాల్గొనరు.

బాలెన్ డి ఓర్ (దీఝశ్రీశ్రీశీఅ ంాతీ 2026) విజేతను ఫుట్‌బాల్ జర్నలిస్టుల అంతర్జాతీయ జ్యూరీ ఓటింగ్ ద్వారా నిర్ణయిస్తారు. టాప్ 100 ఫిఫా ర్యాంకుల్లో నిలిచే దేశాలకు చెందిన ఒక్కో జర్నలిస్ట్‌కు మాత్రమే ఎంపిక చేసే అవకాశం ఉంది.

ఈ వందమంది జర్నలిస్టులు.. షార్ట్‌లిస్ట్‌లోని 30 మందిలో టాప్-10 ప్లేయర్లను ఎంపిక చేయాలి. మొదటి స్థానంలో ఉండే ప్లేయర్‌కు 15 పాయింట్లు, రెండో ప్లేస్ ఆటగాడికి 12.. తర్వాత ప్లేయర్లకు 10, 8, 7, 5, 4, 3, 2, 1 పాయింట్లను ఇవ్వాలి.

# డాక్టర్ బాబు అయ్యాడు మారథాన్ రన్నర్..

# రెండేళ్లలోనే ఆసియా గేమ్స్‌కు..





చిన్నప్పటి నుంచి అథ్లెట్ కావాలనే కల.. కుటుంబ సభ్యులు మాత్రం చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని నచ్చజెప్పారు. సరే.. వారి మాటకు విలువనిచ్చి మెడిసిన్ చదివేందుకు విదేశాలకు వెళ్లాడు. అనుకోకుండా మొదలుపెట్టిన రన్నింగ్.. తనలోని అథ్లెట్‌ను నిద్రలేపింది. ఓ వైపు చదువు పూర్తై డాక్టర్ అయినా.. మారథాన్ రన్నర్‌గా మారిపోయాడు. తొలిసారి ఆసియా గేమ్స్‌లో అడుగుపెట్టిన ఆర్థోపెడిక్ సర్జన్ కార్తిక్ కార్కేరా స్ఫూర్తివంతమైన స్టోరీ ఇది.

**రష్యాలోనే బీజం..**

ముంబయికి చెందిన 29 ఏళ్ల కార్తిక్ వైద్యవిద్య కోసం 2016లో రష్యా వెళ్లాడు. ఆ తర్వాత మూడేళ్లపాటు రన్నింగ్ వైపు దృష్టిపెట్టలేదు. ఎప్పుడైతే కరోనా విజృంభించిందో కార్తిక్‌కు కాలేజీకి వెళ్లే పనిలేకుండా పోయింది. ఆన్‌లైన్‌లోనే చదవాల్సిన పరిస్థితి. దీంతో ఫిట్‌నెస్ కోసం యూనివర్సిటీలోని 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను వినియోగించడం మొదలుపెట్టాడు. కొన్నిసార్లు రోజుకు దాదాపు 20 నుంచి 25 కి.మీల వరకూ ఒంటరిగానే పరుగుపెట్టేవాడు. 2021, 2022లో రష్యా యూనివర్సిటీలో 1500 మీటర్ల రన్నింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. అందులో విజయం సాధించాడు. ఒలింపిక్ ఛాంపియన్ యురీ బొర్జాకోవిస్కీతో కలిసి పనిచేశాడు. దీంతో 2023లో మాస్కో హాఫ్ మారథాన్ (21ఎ)లో పోటీపడి ఆరో ప్లేస్ సాధించాడు. ఆ మరుసటి ఏడాదే అతడు భారత్‌కు తిరిగి వచ్చాడు. అప్పటికి ఇతని గురించి ఇక్కడెవరికీ పెద్దగా తెలియదు.

**కేవలం రెండేళ్లలోనే..**

సంకల్పం ఉంటే ఎంతటిదానినైనా సాధించవచ్చని కార్తిక్ (ఖుతీఱని ఖుతీనెవతీఖ) నిరూపించాడు. పెద్ద ఈవెంట్లలో పాల్గొనాలని చిన్నప్పటి నుంచే చాలా మంది తర్ఫీదు పొందుతుంటారు. కానీ, కార్తిక్ పరిస్థితి భిన్నమైంది. దాదాపు 22 ఏళ్ల వయసులో మారథాన్‌లోకి అడుగు పెట్టిన అతడు.. డాక్టర్ పట్టా చేతబట్టుకొని ఇండియాకు వచ్చాడు. రష్యాలో పలు మారథాన్లలో పాల్గొన్నా.. ఇక్కడి వచ్చాక నాశిక్‌లోని ఓ ఆసుపత్రిలో రెసిడెంట్‌గా చేరాల్సి వచ్చింది. తన షిఫ్ట్‌లను బ్యాలెన్స్ చేసుకుంటూనే మారథాన్ ట్రైనింగ్‌లో పాల్గొనేవాడు. అందుకోసం నిద్రనూ త్యాగం చేసిన సందర్భాలు అనేకం. అతడు పడిన శ్రమకు ప్రతిఫలం రెండేళ్లలోనే వచ్చింది. దిల్లీ మారథాన్‌ను 2:13:10 గంటలు, టాటా ముంబయి మారథాన్‌ను 2:19:55 గంటల్లో పూర్తి చేసి బెస్ట్ రన్నింగ్‌గా పేరొందాడు. ఆ రేసుల తర్వాత భారత మారథాన్‌లో కొత్త స్టార్ వచ్చాడని తెలిసింది.

**"నేనేదో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయానని చాలా మంది భావిస్తారు. కానీ, దాదాపు పదేళ్ల కష్టం దాగి ఉంది" - కార్తిక్**

కెన్యాలో ట్రైనింగ్ అయి..

కార్తిక్ మారథాన్ సత్తాను గమనించిన రిలయన్స్ ఫౌండేషన్ అతడికి మద్దతుగా నిలిచింది. అడిడాస్‌తోనూ కార్తిక్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. కెన్యాకు వెళ్లి అక్కడ ఉండే అత్యుత్తమ మారథాన్ రేసర్లతో ట్రైనింగ్ తీసుకున్నాడు. ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సూచన మేరకు భువనేశ్వర్ వచ్చిన అతడు.. 5కే రన్‌ను 15:07.49 నిమిషాల్లో పూర్తి చేశాడు. దీంతో కార్తిక్ ఆసియా క్రీడల్లో పాల్గొనడం ఖాయమైంది. సెప్టెంబర్ 26న తన

## గంగూలీ బయోపిక్ షూటింగ్.. ఇంగ్లాండ్ క్లబ్‌కు రూ.6 లక్షలు జరిమానా!





ఇంగ్లాండ్‌లోని ఓ కౌంటీ క్లబ్‌కు పడిన జరిమానాకు పరోక్షంగా భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ బయోపిక్ షూటింగ్ కారణమైంది. దాదాపు రూ. 6 లక్షల జరిమానాతోపాటు 27 పాయింట్ల కోత పడింది. గత ఆగస్ట్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ సందర్భంగా పిచ్ నాణ్యత దారుణంగా ఉందని తాజాగా రిపోర్ట్ వచ్చింది. లీసెస్టర్‌షైర్ - గ్లామోర్గాన్ జట్ల మధ్య డివిజన్ 1 మ్యాచ్ జరిగింది. గ్లామోర్గాన్‌పై లీసెస్టర్‌షైర్ 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. కానీ, పిచ్ అత్యంత దారుణంగా ఉందని కౌంటీ క్రమశిక్షణ ప్యానెల్ 'పూర్' రేటింగ్‌ను ఇచ్చింది. అయితే, పిచ్‌ను సరిగ్గా సిద్ధం చేయలేకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని గ్రౌండ్స్‌మన్ కాల్లమ్ లూయిన్ తెలిపారు. తొలుత షెడ్యూల్‌లో లేని బాలీవుడ్ సినిమా చిత్రీకరణ కూడా ఒక అంశమని వెల్లడించారు.

"ఆ మ్యాచ్‌కు పది వారాల ముందు రెండు టీ20లు జరిగాయి. దీంతో డివిజన్ 1 మ్యాచ్ కోసం ఈ పిచ్‌నే వాడాం. ఆ సమయంలో వాతావరణం కూడా చాలా ఇబ్బంది పెట్టింది. దాదాపు 35 డిగ్రీల ఎండ ఉంది. అనుకోకుండా బాలీవుడ్‌కు చెందిన ఓ సినిమా చిత్రీకరణ కూడా ఈ మ్యాచ్‌కు నాలుగు రోజుల ముందే ఇక్కడ జరిగింది. దీంతో పిచ్‌మీద పని చేసేందుకు నన్ను అనుమతించలేదు. కనీసం కవర్ చేయడానికీ అవకాశం లేకుండా పోయింది" అని లూయిన్ తెలిపారు. గ్రౌండ్‌మన్ చెప్పిన సినిమా గంగూలీ బయోపిక్ అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. కమిటీ నిర్ణయంపై అప్పీలు చేసుకొనేందుకు లీసెస్టర్‌షైర్ (జుఅస్త్రశ్రీఖుఅ ఎశ్రీబఎ)కు 10 రోజుల సమయం ఉంది. తప్పకుండా దీనిపై రివ్యూ చేయమని కోరతామని క్లబ్ వెల్లడించింది.

## ప్రయాణికులకు ఇండిగో షాక్..

## పలు సేవలపై ఛార్జీల పెంపు

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ప్రయాణికులకు షాకిచ్చింది. తల్లిదండ్రులతో కలిసి ప్రయాణించే చిన్నారులతో పాటు, అదనపు బ్యాగేజీ సహా పలు సేవలకు సంబంధించిన ఛార్జీలను పెంచేసింది. టికెట్ ధరతో పాటు అదనంగా ఈ రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఇప్పటికే పెరిగిన విమాన ఛార్జీలతో సతమతమవుతున్న ప్రయాణికులపై మరింత భారం పడనుంది. పెరిగిన ఛార్జీలు తక్షణమే అమల్లోకి వచ్చాయి.

రెండేళ్లలోపు చిన్నారులకు గతంలో రూ.2000గా ఉన్న ప్రయాణ ఛార్జీని రూ.3 వేలకు పెంచుతున్నట్లు ఇండిగో ప్రకటించింది. తల్లిదండ్రులతో పాటు ప్రయాణించే శిశువులకు వేరుగా సీటు కేటాయించనప్పటికీ వీరికి టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఒక్క కేటగిరీ ద్వారానే ఏటా రూ.90 కోట్లు అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా. ఏటా సగటున 10 లక్షల మంది చిన్నారులు ఇండిగో విమానాల్లో ప్రయాణిస్తుంటారు.

దీంతోపాటు ప్రయాణికులు అదనంగా తీసుకెళ్లే లగేజీకి చెల్లించాల్సిన ఛార్జీలనూ ఇండిగో సవరించింది. కిలోకు రూ.100 పెంచేసింది. ప్రస్తుతం ఒక్కో కేజీ అదనపు లగేజీకి రూ.700 చెల్లిస్తుండగా.. ఇకపై రూ.800 చొప్పున చెల్లించాలి. పెద్దల తోడు లేకుండా ఒంటరిగా ప్రయాణించే పిల్లల(మైనర్ల)కు అందించే సేవలకు గానూ వసూలు చేసే రుసుమును రూ.5వేల నుంచి రూ.5,999కి ఇండిగో పెంచింది. దీంతోపాటు విమానాశ్రయంలో ప్రయారిటీ చెక్-ఇన్, బోర్డింగ్ ఫీజును రూ.450 నుంచి రూ.650కి సవరించింది. ట్రావెల్ సర్టిఫికెట్ ఫీజునూ రూ.200 నుంచి రూ.300కి పెంచింది.



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..

## నిఫ్టీ 53, సెన్సెక్స్ -21




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి . అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను పెంచడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. సెన్సెక్స్ 21 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 53 పాయింట్లు లాభపడింది. సెన్సెక్స్ 21.86 పాయింట్ల నష్టంతో 74,314.59 వద్ద ముగిసింది.

నిఫ్టీ 53 పాయింట్లు లాభపడి 23,270.60 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.94గా ఉంది. సెన్సెక్స్ 30లో టాటాస్టీల్, బీఈఎల్, ఇండిగో, ఎటర్నల్, మారుతీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ, టైటాన్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 103.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 4,310.13 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి రూ.2.90 లక్షల కోట్లు వెనక్కి

**బ్యాంకింగ్ వ్యవస్థలో అదనపు నగదు లభ్యత (లిక్విడిటీ) అధికంగా ఉండటంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) బుధవారం రెండు 'వేరియబుల్ రేట్ రివర్స్ రెపో' (వీఆర్ఆర్ఆర్) వేలం ప్రక్రియ ద్వారా రూ.2.90 లక్షల కోట్లను వెనక్కి తీసుకుంది. మొదటి వీఆర్ఆర్ఆర్ వేలంలో మొత్తంగా రూ.2.50 లక్షల కోట్లను నోటిఫై చేయగా, రూ.3,17,088 కోట్ల విలువైన బిడ్‌లు వచ్చాయి. ఇందులో రూ.2,50,025 కోట్ల బిడ్‌లనే ఆర్‌బీఐ స్వీకరించింది. మరొక వీఆర్ఆర్ఆర్ వేలంలో రూ.1 లక్ష కోట్ల నోటిఫై మొత్తానికి గాను రూ.40,302 కోట్లకే బిడ్‌లు వచ్చాయి.**





## బ్రిటన్ నుంచి 642 కార్ల దిగుమతికి 7 కంపెనీల దరఖాస్తులకు అనుమతి

**దిల్లీ: భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోని 'టారిఫ్ రేట్ కోటా' నిబంధనల ప్రకారం, ఈ ఏడాది మిగిలిన కాలంలో బ్రిటన్ నుంచి 642 కార్లు దిగుమతి చేసుకునేందుకు 7 కంపెనీల దరఖాస్తులకు వాణిజ్య మంత్రిత్వ శాఖ విభాగమైన విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ (డీజీఎఫ్‌టీ) ఆమోదం తెలిపింది.**



**ఒప్పందంలోని సుంకం రాయితీ నిబంధనల కింద, పూర్తిగా తయారైన ప్రయాణికుల కార్లు, సరుకు రవాణా వాహనాల కోసం 2026 నాటి దిగుమతి కోటా కేటాయించేందుకు డీజీఎఫ్‌టీ జులైలో దరఖాస్తులు ఆహ్వానించింది. సుమారు 5,000 వాహనాల కోసం ఈ దరఖాస్తులు అందాయి. 'డైరెక్టరేట్‌కు 8 కంపెనీల నుంచి దరఖాస్తులు అందాయి. వాటిలో ఏడు దరఖాస్తులను ఆమోదించాం. 642 కార్లకు కోటా మంజూరు చేశామ'ని డీజీఎఫ్‌టీ అధికారి వెల్లడించారు.**

## రైడ్ బుకింగ్‌కు ముందే

# టిప్‌లు వద్దు

దిల్లీ: క్యాబ్ సేవలు అందించే ప్లాట్‌ఫామ్‌ల్లో, బుకింగ్‌కు ముందే ప్రయాణికుల నుంచి అదనంగా వసూలు చేసే 'అడ్వాన్స్ టిప్పింగ్' ఫీచర్‌కు తక్షణమే స్వస్తి పలకాలని క్యాబ్, బైక్-ట్యాక్సీ అగ్రిగేటర్లను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ తరహా పద్ధతులు వినియోగదారులను తప్పుదోవ పట్టించడమే కాకుండా, అనైతిక వ్యాపార పద్ధతుల కిందకు వస్తాయని వినియోగదారుల



వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే బుధవారం స్పష్టం చేశారు. ముందస్తు టిప్‌లపై నేషనల్ కన్జూమర్ హెల్ప్‌లైన్‌కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని సెంట్రల్ కన్జూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) చీఫ్ కూడా అయిన నిధి ఖరే తెలిపారు. టిప్ ఇస్తేనే రైడ్ దొరుకుతుందన్నట్లుగా వినియోగదారులను ఒత్తిడికి గురిచేయడం నిబంధనలకు విరుద్ధమని, సమగ్ర విచారణ అనంతరం, ఈ పద్ధతులను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. టిప్ ఇవ్వడం పూర్తిగా వినియోగదారుడి ఇష్టమని, ప్రయాణం ముగిసిన తర్వాత అందించిన సేవలు నచ్చితేనే.. ఇవ్వాల్సిన అంశమని పేర్కొన్నారు.

ర్యాపిడోపై రూ.10 లక్షల జరిమానా: రోపెన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్ (ర్యాపిడో)పై సీసీపీఏ రూ.10 లక్షల జరిమానా విధించింది. రైడ్ బుకింగ్ జరుగుతుండగానే యాప్‌లో 'ధర ఎంత ఎక్కువ ఉంటే, రైడ్ దొరికే అవకాశం అంత ఎక్కువగా ఉంటుంది', 'కెప్టెన్లు రూ.60 వద్ద అంగీకరించడం లేదు, రూ.10, రూ.20, రూ.30 అదనంగా జోడించడానికి ప్రయత్నించండి' వంటి సందేశాలు చూపించడాన్ని సీసీపీఏ తప్పుబట్టింది. మొదట ఒక ఛార్జీ చూపించి, బుకింగ్ చేశాక ఆ ధరకు డ్రైవర్లు రావడం లేదంటూ ఎక్కువ డబ్బులు అడగడం వినియోగదారుల్లో ఆందోళనను, రైడ్ దొరకదనే భయాన్ని సృష్టిస్తుందని, ఇది డార్క్ ప్యాటర్న్ కిందకు వస్తుందని సీసీపీఏ పేర్కొంది. దూరం, సమయం, ట్రాఫిక్, టోల్స్, డ్రైవర్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని లెక్కించే.. బుకింగ్ సమయంలో ఛార్జీ చూపిస్తారు కాబట్టి, ప్రయాణం మొదలుకాకముందే మళ్లీ అదనంగా అడగడానికి ఎటువంటి సమర్థన లేదని స్పష్టం చేసింది.

ఉబర్, ఓలా సంస్థలు అనుసరిస్తున్న అడ్వాన్స్ టిప్పింగ్, డైనమిక్ ప్రైసింగ్ విధానాలపైనా సీసీపీఏ విచారణ కొనసాగుతోంది. డార్క్ ప్యాటర్న్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఇప్పటికే ఉబర్, ఓలా, ర్యాపిడో, నమ్మయాత్రి ప్లాట్‌ఫామ్‌లకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది.



## దమానీకి లాభాల ధమాకానే!

**ఎన్ఎస్ఈ షేరు ప్రతి రూ.10 పెరుగుదలపై రూ.40 కోట్ల లాభం**

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో ఆకర్షణీయంగా లిస్ట్ అయితే.. డి-మార్ట్ అధిపతి రాధాకిషన్ దమానీకి లాభాల పంట పండుతుంది. ఇష్యూ ధర నుంచి, షేరు ధర ప్రతి రూ.10 పెరిగితే ఆయన పెట్టుబడి విలువకు అన్ని రూ.40 కోట్లు జత అవుతాయి. ఒకవేళ షేరు ధర రూ.10 తగ్గితే, రూ.40 కోట్ల చొప్పున ఆయన పెట్టుబడి విలువ తగ్గుతుంది. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో ధమానీకి 1.58% వాటాకు సమానమైన 3.91 కోట్ల షేర్లు ఉన్నాయి. ఐపీఓ ధరల శ్రేణిలోని గరిష్ఠమైన రూ.1,785 ప్రకారం చూస్తే.. ఈ పెట్టుబడి విలువ సుమారు రూ.6,980 కోట్లు అవుతుంది.

ఎన్ఎస్ఈలో ఎల్ఐసీనే అతి పెద్ద వాటాదారు. ఈ సంస్థకు 10.72% వాటాకు సమానమైన 26.53 కోట్ల షేర్లున్నాయి. ఐపీఓ ధరల శ్రేణిలో గరిష్ఠ ధర అయిన రూ.1,785 ప్రకారం ఎల్ఐసీ వాటా విలువ సుమారు రూ.47,356 కోట్లు.

ఎన్ఎస్ఈలోని ఇతర ప్రధాన వాటాదార్లలో అరండా ఇన్వెస్ట్‌మెంట్స్ (మారిషస్) పీటీఈ లిమిటెడ్ (4.54%), స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (4.44%), ఎస్‌బీఐ కేపిటల్ మార్కెట్స్ (4.33%), మహాగోని లిమిటెడ్ (3.73%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (3.23%) ఉన్నాయి.

రూ.534 కోట్ల పెట్టుబడిపై రూ.16,501 కోట్ల లాభం: ఎన్ఎస్ఈ ఐపీఓలో తమ షేర్లను విక్రయిస్తున్న వాటాదార్లు గణనీయ లాభాలను ఆర్జించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా షేర్లు విక్రయిస్తున్న ప్రస్తుత 10 మంది వాటాదార్లకే, రూ.17,035 కోట్లు లభించనున్నాయి. వీరు ఆ షేర్ల కొనుగోలు కోసం అప్పట్లో వెచ్చించిన మొత్తం సుమారు రూ.534 కోట్లు మాత్రమే. అంటే మొత్తంగా రూ.16,501 కోట్లు లాభం రానుందన్నమాట.

ఐపీఓకు ముందు యాంకర్ మదుపర్ల నుంచి ఎన్ఎస్ఈ రూ.6,746 కోట్లు సమీకరించింది.

### ఎవరెవరికి.. ఎంతెంత

| వాటాదారు | ఇష్యూలో విక్రయిస్తున్న షేర్ల సంఖ్య | ఒక్కోటి ఎంతకు కొన్నారంటే (రూ.లో) | వెచ్చించిన మొత్తం (రూ.కోట్లలో) | రానున్న మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|---|---|---|
| స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 1,59,69,410 | 0.80 | 1.28 | 2850.54 |
| కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ | 1,18,74,060 | 324.13 | 384.87 | 2119.52 |
| అరండా ఇన్వెస్ట్‌మెంట్స్ | 1,12,46,336 | 62.38 | 70.15 | 2007.47 |
| ఎంఎస్ స్ట్రాటజిక్ | 1,10,00,000 | 66.54 | 73.19 | 1963.50 |
| న్యూ ఇండియా అష్యూరెన్స్ | 1,05,00,000 | 0.32 | 0.34 | 1874.25 |
| ఎస్‌బీఐ కేపిటల్ మార్కెట్స్ | 87,80,590 | 0.38 | 0.33 | 1567.33 |
| బ్యాంక్ ఆఫ్ బరోడా | 76,90,375 | 0.54 | 0.41 | 1372.73 |
| స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ | 61,87,500 | 0.46 | 0.28 | 1104.47 |
| జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ | 61,87,500 | 5.26 | 3.25 | 1104.47 |
| యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ | 60,00,000 | 0.50 | 0.30 | 1071 |

# కనిపించే చీకట్లో మీరందరూ!



'నా తమ్ముడు మేఘాంశ్‌ని నేను ఎలా చూడాలనుకున్నానో అలాంటి పాత్రలోనే కనిపించాడు. 'ఆస్మాన్' టీజర్ నాకు చాలా నచ్చింది" అన్నారు హీరో మంచు మనోజ్. ఆయన, శివాత్మిక రాజశేఖర్ ముఖ్య అతిథులుగా బుధవారం హైదరాబాద్‌లో 'ఆస్మాన్' టీజర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. దివంగత నటుడు శ్రీహరి కుమారుడు మేఘాంశ్ శ్రీహరి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. రాయంచ కథానాయిక. రామ్ నందన్ దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటేశ్ కొండారు, శ్రీకాంత్ మన్నెం నిర్మాతలు. మేఘాంశ్ పుట్టినరోజును పురస్కరించుకుని టీజర్‌ని విడుదల చేశారు. "మీరు ఇప్పుడు గొంగళి పురుగు దశలో ఉన్నారు. అది దాటి సీతాకోక చిలుక దశలోకి మారాలి. దానికి మార్గం నేనే. మీరందరూ కూడా కనిపించే చీకట్లో ఉన్నారు. అదే నిజం..." అనే మాటలతో మొదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, అరబిక్ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రంలో రవివర్మ, కమల్, కేశవ్ దీపక్, నిఖిల్, రాజశేఖర్, పద్మిని, ప్రేరణ గ్యాంగ్ తదితరులు నటిస్తున్నారు.

# మనకు మనమే శ్రతువులం: శోభిత ధూళిపాళ్ల




మనం ఎదుగుతుంటే పక్కవారు చూడలేరంటూ ఓ ఇన్‌ఫ్లూయెన్సర్ పెట్టిన పోస్ట్‌కు నటి శోభితా ధూళిపాళ్ల మద్దతు తెలిపారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శోభితా.. తాజాగా ఒక పోస్ట్‌కు ఇచ్చిన రిప్లై వైరల్ అవుతోంది. 'మనకు మనమే శత్రువులం' అని తెలుగు వాళ్లను ఉద్దేశించి పెట్టిన వీడియోకు.. ఈ నటి 100 శాతం కరెక్ట్ అంటూ ఎమోజీతో రిప్లై పెట్టారు. ఈ సందర్భంగా తాను ఇండస్ట్రీకి రావాలనుకున్న రోజులను, అప్పుడు తనకు ఎదురైన అనుభవాలను శోభిత పంచుకున్నారు."16 ఏళ్ల వయసులోనే నా బ్యాగులు సర్దుకుని ముంబయికి వెళ్లిపోయా. నేను కచ్చితంగా ఈ రంగంలో రాణిస్తాననే నమ్మకం లేదు. అయినా.. ధైర్యంగా అడుగు ముందుకు వేశా. ఎందుకంటే మన సమాజంలో చాలా వరకూ కలలు కనేవారిని, ముఖ్యంగా కొత్తరంగంలోకి అడుగుపెట్టాలనుకునే వారిని ప్రోత్సహించరు. మనం కొత్తగా ఏదైనా పని మొదలు పెడితే.. అప్పటికే ఆ రంగంలో ఉన్నవాళ్లు మనకు మద్దతు ఇవ్వరు. ఈ విషయం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇక, ఇలాంటి నూతన అడుగు వేసేది మహిళ అయితే.. ప్రతికూల పరిస్థితులు రెట్టింపు అవుతాయి" అని శోభిత తన రిప్లైలో రాసుకొచ్చారు.అయితే.. ఇదంతా ఒకప్పటి పరిస్థితి అని శోభిత స్పష్టం చేశారు. "ఇది చాలా కాలం క్రితం జరిగింది. ఇప్పుడు పరిస్థితులు మారాయని ఆశిస్తున్నా. మన సమాజంలో అందరూ ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ముందుకు సాగాలి. ఇతరులపై ఆధారపడకుండా మీ కోసం మీరు నిలబడేంత మానసిక బలాన్ని పెంపొందించుకోవాలి" అని సూచించారు. 2016లో ఓ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శోభితా.. గూఢచారి సినిమాలో సమీరాగా మెప్పించారు. మేజర్, పొన్నియన్ సెల్వన్‌లలో నటించారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే వెబ్ సిరీస్‌లతో ఆకట్టుకుంటున్నారు.



# మనం 2026లో ఉన్నాం.. 'బోనాల' వివాదంపై మరోసారి స్పందించిన నటి

బోనాల సమయంలో తాను ఎదుర్కొన్న విమర్శల గురించి నటి ఫరియా అబ్దుల్లా మరోసారి స్పందించారు. ఆమె తాజా చిత్రం 'సిగ్మా' విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఈ విషయం గురించి మాట్లాడారు. సోషల్ మీడియాలో ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయన్నారు."ఇటీవల సోషల్ మీడియాలో నాపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అదే వేదికగా నేను కూడా ఆ వివాదంపై నా అభిప్రాయాన్ని తెలియజేశాను. అయితే, ఒక విషయం మాత్రం నన్ను వెంటాడింది. మనం 2026లో జీవిస్తున్నాం. కానీ, ఇంకా చాలామంది పాతకాలం వాళ్లలా ఆలోచిస్తున్నారు. ఆ సమయంలో కొందరి భావజాలం బాధించింది. నేనెప్పుడూ అభ్యుదయ భావాలతో ఆలోచిస్తాను. నా పద్ధతులు నచ్చిన వాళ్లు అనుసరిస్తారు. నచ్చని వాళ్లు విమర్శిస్తారు. ఎవరి అభిప్రాయాలు వాళ్లకు ఉంటాయి. అందరి ఆలోచనలను నేను గౌరవిస్తాను" అని చెప్పారు.ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బోనాల సందడిలో ఫరియా అబ్దుల్లా.. పోతురాజుతో కలిసి నృత్యం చేశారు. ఆమె ఈ పండగ చేసుకోవడంపై కొందరు మతం పేరుతో విమర్శించారు. వీటిని ఖండించిన ఫరియా సోషల్ మీడియా వేదికగా నాడు వీడియో విడుదల చేశారు. తాను అంతటా భగవంతుడిని చూస్తానని అన్నారు.ఇక, సిగ్మా విషయానికొస్తే.. తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ కథానాయకుడు విజయ్ కుమారుడైన జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. సందీప్‌కిషన్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# దాదాసాహెబ్.. అనంత్ నాగ్




ఈనాడు సినిమా విభాగం: ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌ను అత్యున్నత సినీ పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే వరించింది. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలు, విశిష్టమైన సినీ ప్రస్థానానికి గుర్తింపుగా 2024 సంవత్సరానికి ఆయనకు ఈ అవార్డును ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈ నెల 22న గుజరాత్‌లోని కేవడియాలో జరగనున్న జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. అనంత్ నాగ్ ఐదు దశాబ్దాలుగా కన్నడతో పాటు హిందీ, తెలుగు, మరాఠీ, మలయాళ తదితర భాషల్లో 300కి పైగా సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. థియేటర్ నటుడిగా కెరీర్‌ను ప్రారంభించిన ఆయన 'సంకల్ప' చిత్రంతో కన్నడ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. ప్రారంభంలోనే దర్శకుడు శ్యామ్ బెనెగల్ రూపొందించిన 'అంకుర్', 'నిశాంత్', 'భూమిక', 'కొండూర' లాంటి చిత్రాల్లో నటించి విమర్శకుల ప్రశంసలందుకున్నారు. ఆర్కే నారాయణ్ కథల ఆధారంగా రూపొందిన 'మాల్గుడి డేస్' టెలీ సీరియల్‌లో మిఠాయివాలా పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. గత ఏడాది 'పద్మభూషణ్' గౌరవాన్ని అందుకున్నారు. అనంత్‌నాగ్‌కు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# నిస్వార్థ ప్రేమకు 20ఏళ్ల వేడుక



ప్రముఖ నటులు జ్యోతిక, సూర్య తమ 20ఏళ్ల వివాహ వార్షికోత్సవాన్ని ఇటీవల ఘనంగా చేసుకున్నారు. ఈ జంట మరోసారి కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రుల సమక్షంలో క్రైస్తవ మత పద్ధతిలో పెళ్ళి చేసుకుని... తమ వివాహం నాటి ప్రమాణాలను పునరుద్ధరించుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఇన్‌స్టాలో పంచుకుంటూ ఈ జోడీ.. "ది సీక్వెల్– మా 20ఏళ్ల ప్రేమ, యుద్ధానికి గుర్తుగా ప్రమాణాలను పునరుద్ధరించుకునే వేడుక. ఇది పరిపూర్ణమైన వివాహాన్ని చేసుకునే వేడుక మాత్రమే కాదు.. త్యాగాలు, సర్దుబాట్లు, నిస్వార్థంగా ఒకరినొకరు ప్రేమించుకునేందుకు చేసుకునే వేడుక. ఒకరికోసం మరొకరు మారిన వ్యక్తిత్వాలకు ప్రతీకగా చేసుకునే వేడుక"అనే క్యాప్షన్‌ని జోడించారు. 2006 సెప్టెంబరు 11న సూర్య, జ్యోతికల వివాహం జరిగింది.



# ఫుల్‌జోష్‌లో 'రణబాలి'.. షూటింగ్ పూర్తి

రణబాలి, జయమ్మగా అలరించేందుకు విజయ్ దేవరకొండ, రష్మిక సిద్ధమయ్యారు. వివాహం తర్వాత వీరిద్దరూ ఆన్‌స్క్రీన్ భార్యభర్తలుగా నటించిన సినిమా 'రణబాలి'. అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది . తాజాగా దీని షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. ఈ మేరకు కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ సినిమా కోసం టీమ్ మొత్తం 130 రోజులు విశ్రాంతి లేకుండా కష్టపడిందని దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ పోస్ట్ పెట్టారు. మరో 29 రోజుల్లో రణబాలి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడని తెలిపారు.2018లో రాహుల్ –విజయ్ కాంబినేషన్‌లో 'టాక్సీవాలా' రూపొందింది. దాని తర్వాత వీరి కాంబోలో తెరకెక్కిన రెండో చిత్రం 'రణబాలి' . ఇందులో విజయ్ తిరుగుబాటు యోధుడిగా కనిపించనున్నారు. 1870లో సాగే ఈ సినిమాలో హీరో పాత్ర ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండాలని విజయ్‌ను ఎంపిక చేసుకున్నట్లు దర్శకుడు గతంలో తెలిపారు. ఇక హీరోయిన్ పాత్రకు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉన్న నటి కోసం చాలా చర్చించి రష్మికను ఎంపిక చేసినట్లు చెప్పారు. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా తెరకెక్కింది.

# సెప్టెంబర్ 17 చరిత్ర : నిజాం పాలన ఎలా ముగిసింది.. ఆ రోజు ఏం జరిగిందంటే..!




నిజాం రేడియో ప్రకటనతో సైనిక దాడి నిలిచిపోయి 1948, సెప్టెంబర్ 17న నిజాం పాలన అంతమైంది. సెప్టెంబర్ 18న హైదరాబాద్ సైన్యాధిపతి ఎడ్రూస్ తన మొత్తం సైన్యంతో భారత మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి ఎదుట లొంగిపోయాడు. మిలటరీ నియమాల ప్రకారం హైదరాబాద్?ను మొదట చేరుకున్న జనరల్ జె.ఎన్.చౌదరిని హైదరాబాద్ మిలటరీ గవర్నర్?గా నియమించారు. సెప్టెంబర్ 18న రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీని అరెస్టు చేసి తిరుమలగిరిలోని సైనిక కారాగారంలో నిర్బంధించారు. మీర్ లాయక్ అలీని గృహ నిర్బంధం చేశారు. సెప్టెంబర్ 18న హైదరాబాద్ సంస్థానానికి వచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్?కు నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికాడు.
నగరపర్యటనలను అన్వేషించండి

భా రతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ రాజ్యం భారత యూనియన్?లో విలీనం కాలేదు. 1948, సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య ద్వారా హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్?లో విలీనం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో 562 సంస్థానాలు ఉండగా, ట్రావెన్?కోర్(కేరళ), జునాగఢ్(గుజరాత్), కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు మినహాయించి మిగతావన్నీ భారత యూనియన్?లో విలీనం అయ్యాయి. పై సంస్థాలన్నింటిలో హైదరాబాద్ సంస్థానం పెద్దది. 1947, జూన్ 12న నిజాం మీర్? ఉస్మాన్ అలీఖాన్ తాను సర్వస్వతంత్రుడినని ప్రకటించుకున్నాడు. 1947, ఆగస్టు 13న మరోసారి ప్రకటన చేస్తూ హైదరాబాద్ స్వతంత్ర రాజ్యమని పేర్కొన్నాడు. 1947, నవంబర్ 29న భారత ప్రభుత్వం, నిజాం ప్రభుత్వం మధ్య ఒక సంవత్సరానికి స్టాండ్?స్టిల్ అగ్రిమెంట్ కుదిరింది. ఈ ఒప్పందాన్ని నిజాం ప్రభుత్వం ఉల్లంఘించడంతో భారత ప్రభుత్వం సైనిక చర్యకు ఉపక్రమించింది.
నగరపర్యటనలను అన్వేషించండి

ఆనాటి భారత హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్?పై సైనిక దాడి చేయడానికి ఒక వ్యూహాన్ని రచించమని అప్పటి సదరన్ కమాండర్ ఇన్ చీఫ్? ఈఎన్ గొడార్డ్?ను ఆదేశించాడు. ఆయన దాడి ప్రణాళికను రూపొందించి పటేల్?కు ఇచ్చాడు. ఈ విషయాన్ని పసిగట్టిన నిజాం, భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఫిర్యాదు చేయడానికి ఒక బృందాన్ని పంపాడు. ఈ బృందానికి అప్పటి హైదరాబాద్ విదేశాంగ మంత్రి మొయిన్ నవాజ్ జంగ్ నాయకత్వం వహించాడు. అంతకుముందు 1948, ఆగస్టు 21న నిజాం ప్రభుత్వం కేబుల్ గ్రామ్ ద్వారా భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆర్టికల్ 35 (2) ప్రకారం భద్రతా మండలికి ఫిర్యాదు చేసింది.

ఐక్యరాజ్యసమితిలో నిజాం ప్రభుత్వానికి సహకరించడానికి సర్ వాల్టర్ మోంక్టన్?ను నియమించారు. భారత ప్రభుత్వం కూడా మద్రాసుకు చెందిన రామస్వామి మొదలియార్ నేతృత్వంలో ఒక ప్రతినిధి వర్గాన్ని పంపించింది. హైదరాబాద్ రాజ్య విలీనాన్ని ఆపడానికి నిజాం వివిధ దేశాల మద్దతు కోరుతూ లేఖలు రాశాడు. బ్రిటీష్ చక్రవర్తి ఆరో జార్జ్, ప్రధాన మంత్రి క్లెమెంట్ అట్లీ, ప్రతిపక్ష నాయకుడు విన్?స్టన్ చర్చిల్, అమెరికా అధ్యక్షుడు ట్రూమన్?కు నిజాం వ్యక్తిగతంగా లేఖలు రాసి సహాయం అభ్యర్థించాడు. నిజాం చర్యలతో తీవ్ర ఆగ్రహానికి లోనైన భారతప్రభుత్వం సైనిక చర్యకు ఆదేశాలు ఇచ్చింది. నిజాంకు మద్దతుగా నిలిచే మహమ్మద్ అలీజిన్నా 1948, సెప్టెంబర్ 11న మృతిచెందిన రెండు రోజులకే నిజాం రాజ్యంపైన సైనిక చర్య చేపట్టారు. 1948, సెప్టెంబర్ 13 నుంచి 17 మధ్య కొనసాగిని సైనిక చర్యను ఆపరేషన్ పోలో, ఆపరేషన్ కాటర్ పిల్లర్, గొడార్డ్ ప్లాన్ అని పిలిచారు.
నగరపర్యటనలను అన్వేషించండి

### నిజాం లొంగుబాటు

సెప్టెంబర్ 13న దాడులు ప్రారంభించిన భారత సైన్యం సెప్టెంబర్ 17 నాటికి హైదరాబాద్?లోకి ప్రవేశించాయి. దీంతో ఉస్మాన్ అలీఖాన్ 1948, సెప్టెంబర్ 17న సాయంత్రం 5 గంటలకు లేక్ వ్యూ గెస్ట్ హౌస్?లో ఉన్న కె.ఎం.మున్షీని కలిసి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్?కు లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. సాయంత్రం 7 గంటలకు దక్కన్ రేడియో నుంచి భారత గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి పేరు మీద ప్రకటన చేస్తూ హైదరాబాద్ భారతదేశంలో అంతర్భాగమైందని ప్రకటించాడు. అంతేకాకుండా భారత సైన్యాలను బొల్లారం, సికింద్రాబాద్ లోని సైనిక స్థావరాల్లో ఉండటానికి అనుమతి ఇస్తున్నానని పేర్కొన్నాడు.

### ఆపరేషన్ పోలో

హైదరాబాద్ రాజ్యంలో కమ్యూనిస్టులు, రజాకార్లు కొనసాగిస్తున్న హింస ప్రతిహింసలకు వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో నిర్వహించబోతోందని పాకిస్తాన్ హైకమిషనర్?కు, అమెరికా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలిపింది. అయితే, హైదరాబాద్ రాజ్యంపై భారత ప్రభుత్వం సైనిక చర్యను చేపట్టినా దానికి పోలీసు చర్య అని పేరు పెట్టడానికి కారణం ఒక స్వతంత్ర రాజ్యంపై మరో స్వతంత్ర రాజ్యం సైనిక చర్య చేపట్టడం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక సూత్రాలకు విరుద్ధం. కాబట్టి ఇందుకు సాక్ష్యాలు లేకుండా ఉండటానికి ఆపరేషన్ పోలో సమయంలో సైన్యానికి అయ్యే ఖర్చును విద్యాశాఖ ఖజానాలో జమ చేశారు. ఈ సైనిక చర్యకు పోలీసు చర్య అని సి.రాజగోపాలాచారి పేరు పెట్టారు. దీనినే మిలటరీ భాషలో ఆపరేషన్? పోలో అని పేర్కొన్నారు. ఈ పోలీస్ చర్య సంపూర్ణంగా సదరన్ కమాండ్(దక్షిణ కమాండ్)కు చెందిన లెఫ్టినెంట్ జనరల్ మహరాజ రాజేంద్రసింగ్ నేతృత్వంలో జరిగింది. నగరపర్యటనలను అన్వేషించండి

నలువైపుల నుంచి దాడి

మహరాజ రాజేంద్రసింగ్ సైన్యాన్ని షోలాపూర్ -- జేఎన్ చౌదరి, విజయవాడ--ఏఏ రుద్ర, బేరార్/ హోస్పేట-- శివదత్తుసింగ్, బొంబాయి -- డి.ఎస్.థార్ యూనిట్లుగా విభజించాడు. పుణె ఎయిర్ బేస్?ను యుద్ధ విమానాల ద్వారా దాడి చేయడానికి ఉపయోగించారు. ఈ వైమానిక దళానికి ముఖర్జీ నాయకత్వం వహించాడు. 1948, సెప్టెంబర్ 13 తెల్లవారుజామున హైదరాబాద్?కు అన్ని వైపుల నుంచి సైనిక దాడులు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 13న జె.ఎన్.చౌదరి నాయకత్వంలోని స్ట్రయిక్ ఫోర్స్ లెఫ్టినెంట్ కర్నల్ రామ్ సింగ్ మహారాష్ట్రలోని నల్ దుర్గ్, షోలాపూర్, తామల్?వాడి, తుల్జాపూర్?లను ఆక్రమించాడు. సెప్టెంబర్ 13న రుద్ర నాయకత్వంలో బోనకల్లును ఆక్రమించారు. సెప్టెంబర్ 14న భారత సైన్యం దౌలతాబాద్, జాల్నా, మనిక్?ఖేడ్, కన్నెగావ్?లను ఆక్రమించాయి. సెప్టెంబర్ 15న మేజర్ జనరల్ రుద్ర నాయకత్వంలోని సైన్యాలు పాత సూర్యాపేట గ్రామంలోకి ప్రవేశించాయి. సెప్టెంబర్ 16 నాటికి జహీరాబాద్, హింగోలీ, రాయ్?చూర్, పర్భనీ, కొప్పల్, మునీరాబాద్ తదితర పట్టణాలన్నీ భారత సేనల వశమయ్యాయి.

### భారత్?కు సహకరించిన ఎడ్రూస్

భారత సైన్యానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించిన నిజాం రాజ్య మిలటరీ కమాండర్ సయ్యద్ అహ్మద్ ఎల్ ఎడ్రూస్ భారత సైన్యానికి వ్యతిరేకంగా యుద్ధం చేయకుండా హైదరాబాద్ నగరానికి తిరిగి రావాలని కింది స్థాయి సైనికాధికారులకు రహస్యంగా ఆదేశాలు పంపించాడు. దీంతో స్వల్ప సమయంలోనే హైదరాబాద్ నగరంలోకి మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి నేతృత్వంలోని సేనలు ప్రవేశించాయి. ఒకవేళ ఎడ్రూస్ అలాంటి పనిచేయకపోతే భారత సైన్యం సెప్టెంబర్ 17లోగా హైదరాబాద్ నగరంలోకి రాలేకపోయేది. దాంతో సెప్టెంబర్ 17 సాయంత్రం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో హైదరాబాద్ అంశం చర్చకు వచ్చి నిజాం రాజ్యం స్వతంత్ర రాజ్యంగా లేదా ఒకప్పటి జమ్మూకాశ్మీర్ లాగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉండేది.
నగరపర్యటనలను అన్వేషించండి


తన పదవికి రాజీనామా చేసిన నిజాం రాజ్య ప్రధాని మీర్ లాయక్ అలీ సలహా ప్రకారం నిజాం, ప్రధాని కార్యాలయాల్లోని రహస్య పత్రాలన్నింటిని ధ్వంసం చేయించారు. పాకిస్తాన్ లో హైదరాబాద్ ఏజెంట్ జనరల్ ముష్తాఖ్ అహ్మద్ ఖాన్ కు ఆయన ఆఫీసుకు చెందిన మొత్తం డబ్బును తన అకౌంట్ లో జమ చేషుకోమని, లండన్ లోని ఏజెంట్ జనరల్ మీర్ నవాబ్ జంగ్ కు 5000 పౌండ్లు తన అకౌంటులో జమ చేసుకోమని టెలిగ్రామం ద్వారా లాయక్ అలీ వర్తమానం పంపాడు. ఆ తర్వాత వారిద్దరి అకౌంట్ల నుంచి డబ్బును తన పేర జమ చేయాలని కూడా లాయక్ అలీ ఆదేశించాడు. ఆ డబ్బు భవిష్యత్తులో స్వాత్రంత్ర్య పోరాటానికి అవసరమవుతుందని కూడా తెలిపాడు.




## తెలంగాణలో మిలటరీ పాలన ఎన్నాళ్లు సాగిందో తెలుసా..!

1948, సెప్టెంబర్ 18న జయంతోనాథ్ చౌదరి హైదరాబాద్ మిలిటరీ గవర్నర్?గా జవహర్ లాల్ నెహ్రూ సమక్షంలో బాధ్యతలు స్వీకరించాడు. మిలటరీ గవర్నర్ కార్యనిర్వాహక మండలి 1948, సెప్టెంబర్ 24న ఏర్పడి 1949, డిసెంబర్ 31 వరకు పనిచేసింది. కానీ రాజ్యాధినేతగా పరిపాలన మొత్తం నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పేరు మీదనే జరిగింది. మిలటరీ గవర్నర్ కార్యనిర్వాహక మండలిలో మిలటరీ గవర్నర్ -- జె.ఎన్.చౌదరి, చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ -- డి.ఎస్.బాక్లే, అడిషనల్ చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ -- డి.ఆర్.ప్రధాన్. 1949, ఫిబ్రవరి 6న జె.ఎన్.చౌదరి ఒక ఫర్మానా జారీ చేశాడు.

## రజాకార్ అంటే వాలంటీర్ అని అర్థమా.. ఖాసీం రజ్వీ రజాకార్ల వ్యవస్థ



సెప్టెంబర్ 17 చరిత్ర : రజాకార్ అంటే వాలంటీర్ అని అర్థమా.. ఖాసీం రజ్వీ రజాకార్ల వ్యవస్థ

రజాకార్ అంటే వలంటీర్ అని అర్థం. క్షేత్రస్థాయిలో 30 మంది రజాకార్లకు సలార్ అనే నాయకుడు ఉంటాడు. తాలుకా స్థాయిలో సలార్--ఇ-- సగీర్, జిల్లా స్థాయిలో సలార్--ఇ-- కబీర్, కేంద్ర స్థాయిలో రజాకార్ నాయకుడు -- అప్సర్ --ఇ-- అలా అని పిలిచేవారు.

రజాకార్ వ్యవస్థను నియంత్రించడానికి ఏడుగురు సభ్యుల బోర్డు ఉండేది. వీరికి దీన్ యార్?జంగ్ శిక్షణ ఇచ్చాడు. యూనిఫాంగా ఖాకీ చొక్కా, ఖాకీ పాయింట్, నల్ల టోపీ ఉండేది. 1946లో ఖాసీం రజ్వీ ఎంఐఎం అధ్యక్షుడయ్యాడు. ఇతను రజాకార్ల సంఖ్యను 50 వేలకు పెంచాడు. త్వరలోనే ఈ సంఖ్యను 5 లక్షలకు పెంచుతానని ప్రకటించాడు. హైదరాబాద్?లో అసఫ్ జాహీల పాలన కొనసాగితేనే తన మనుగడ ఉంటుందని భావించిన ఖాసీం రజ్వీ నిజాం వ్యతిరేకులైన వారిపై దాడులు చేసి వారిని హతమార్చేవాడు.

హైదరాబాద్?లో ముస్లింల పాలన శాశ్వతంగా కొనసాగాలని రజ్వీ భావించేవాడు. హైదరాబాద్ సంస్థానంలో 1946--48 మధ్యకాలంలో రజాకర్ల దాడులు అధికమయ్యాయి. ఆపరేషన్ పోలో తర్వాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. ఖాసీం రజ్వీని అరెస్టు చేసి పుణెలోని ఎర్రవాడ జైలు తరలించారు. 1957లో ఖాసీం రజ్వీ ఎర్రవాడ జైలు నుంచి విడుదలై పాకిస్తాన్?కు వెళ్లిపోయాడు. పాకిస్తాన్?కు వెళ్తూ ఎంఐఎం బాధ్యతలను అబ్దుల్ వాహిద్ ఓవైసీకి అప్పగించాడు.




## డోక్రా మెటల్ క్రాఫ్ట్స్.. అతుకులు లేకుండా బొమ్మలు తయారీ.. ఎక్కడో కాదు మన తెలంగాణలోనే..!

డోక్రా అంటే బెల్ మెటల్ కళ. డోక్రా అనేది నాన్ ఫెర్రస్ మెటల్ కాస్టింగ్?తో లాస్ట్ వాక్స్ కాస్టింగ్ టెక్నిక్?లతో కూడిన హస్తకళ. డోక్రా అనేది ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ మండలంలోని ఉషేగావ్ గ్రామంలో తయారు చేస్తున్న పురాతన గిరిజన లోహపు హస్తకళ. మైనపు పద్ధతిని ఉపయోగించి డోక్రా కళాఖండాలు ఇత్తడితో తయారు చేస్తారు. పూర్తయిన కళాఖండానికి ఎలాంటి అతుకులు ఉండవు. ఈ కళలో బొమ్మల తయారీకి ఎర్రమట్టి, మైనం, ఇత్తడి పదార్థాలను ఉపయోగిస్తారు.

డోక్రో మెటల్ కళ భారతదేశంలో 4000 సంవత్సరాల క్రితం నుంచి కొనసాగుతున్నది. విభజనకు పూర్వం భారతదేశంలో డాన్సింగ్ గర్ల్ ఆఫ్ మొహంజొదారో ఈ కళకు ప్రసిద్ధి చెందింది. తెలంగాణలో ఈ హస్తకళ కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని కెరిమెరి మండలం, కేశలగూడు, జిమ్?గావ్, ఉషేగావ్, చిత్తల్?బరి గిరిజన ప్రాంతాల్లో అధికంగా కనిపిస్తున్నది. ఈ కళలో జానపద డిజైన్లు, డోక్రా గుర్రాలు, ఏనుగులు, నెమ్మళ్లు, దీపారాధనలు కొలిచే గిన్నెలు, దేవుడి బొమ్మలు, దీపపు స్తంభాలను ఎలాంటి అతుకులు లేకుండా తయారు చేస్తారు.

## ఆధ్యాత్మికం: ఇంద్రియాలు నిగ్రహం కోల్పోతే.. పాతాళానికి పోతాం..!

ఆధ్యాత్మికం: ఇంద్రియాలు నిగ్రహం కోల్పోతే.. పాతాళానికి పోతాం..!
ప్రస్తుతం స్మార్ట్?ఫోన్? యుగం నడుస్తుంది. అవసరం ఉన్నా.. లేకపోయినా పొద్దున్నే లేవడంతోనే ఫోన్? పట్టుకుంటున్నాం... అందులో ఏవేవో చూస్తూ.. ఆన్? లైన్?లో అవసరం ఉన్నా లేకపోయినా పర్చేజ్? చేస్తున్నాం.. అక్కర్లేని వింటూ.. బెడ్? దిగుతాం.. దీంతో మనస్సు పరిపరి విధాలా వెళుతూ ఇంద్రియాలు నిగ్రహం కోల్పోతాయి. అలా చేయడం వలన మనిషి పాతాళానికి వెళుతున్నాడు.
ర్తలు
చూసిందల్లా కావాలనుకోవడం, అవసరం లేకున్నా వినాలనుకోవడం, నాలుక రుచుల వెంట, మనసు కోరికల వెంట పరుగులు తీయడం.. ఇలా ఇంద్రియా లు నిగ్రహం కోల్పోతే మనిషి పాతాళంలోకి పడిపోతాడు.
ఇంద్రియ నిగ్రహంతో ఎందరో మహాత్ములయ్యారు. దేవతలకు, రాక్షసులకు మధ్య యుద్ధం జరుగుతోంది. యుద్ధంలో తమకు సాయం



చేయాలని దేవతలు అర్జునుడిని స్వర్గానికి పిలుస్తారు. తన యుద్ధ నైపుణ్యంతో అర్జునుడు దేవతలకు విజయం అందిస్తాడు. అర్జునుడి పరాక్రమానికి దేవలోక సౌందర్యరాశి ఊర్వశి ఆకర్షితురా లు అవుతుంది.
దీనురాలిని, నాకు కూడా సాయం చేయండి అర్జునా.. అని అర్థిస్తుంది. 'నీ ఆపద ఏమిటి' అని అర్జునుడు అడుగు గుతాడు. దానికి 'నాకు నీలాంటి పుత్రుడు కావాలి. ప్రసాదించు' అని కోరుతుంది ఊర్వశి. అర్జునుడు ఆమె మాటలోని మర్మా న్ని గుర్తిస్తాడు. 'పుత్రుడి కోసం నవమాసాల నిరీక్షణ ఎందుకు? ఈ రోజు నుంచి నేను నీకు పుత్రుడినే!' అంటూ చేతులు జోడించి ఆమెకు సమస్కరిస్తాడు. అర్జునుడి ఇంద్రియ నిగ్రహానికి ఊర్వశి ఆశ్చర్యపోతుంది. ఆ నిగ్ర హమే అతడిని అజేయుణ్ణి చేసింది.

# జీహెచ్ఎంసీలో తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు

●ప్రధాన కార్యాలయంలో తాగు నీటి కటకట

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
మూడు ముక్కలైన జీహెచ్ఎంసీలో రోజుకో కుంభకోణం, పూటకో అక్రమం బయటపడుతూ, ఖజానాలోని నిధులు అక్రమార్కుల జేబుల్లోకి చేరుతున్నా పట్టించుకోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఉన్నతాధికారులు కనీసం తమ కోసం, తమ కింది స్థాయి సిబ్బంది కోసం స్వచ్ఛమైన తాగు నీటిని అందుబాటులోకి తీసుకురావాలన్నవిషయాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీకి జలమండలి నుంచి వాటర్ కనెక్షన్లు ఉన్నా, వాటిని తాగు నీటిగా వినియోగించే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. జీహెచ్ఎంసీలో ఆర్థిక సంక్షోభం తలెత్తకముందు, కరోనా విపత్కర పరిస్థితులకు ముందు ప్రతి విభాగం, ప్రతి అంతస్తులో మినరల్ వాటర్ను ఉన్నతాధికారులు, సిబ్బంది, సందర్శకులంటూ తారతమ్యం లేకుండా తాగు నీటిని అందుబాటులోకి ఉంచేవారు. కానీ ఇప్పుడు జీహెచ్ఎంసీలో తాగునీటి కటకట నెలకొనడంతో అధికారులు, సిబ్బంది దాహం దాహం అంటూ అల్లాడిపోతున్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ కొన్ని విభాగాలకు మినరల్ వాటర్ బబుల్స్ సప్లై అవుతుండగా, వాటికి ఆయా విభాగాల అధిపతులే బిల్లులు చెల్లించి తెప్పించుకుంటున్నట్లు సమాచారం. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం ఇంటింటి చెత్త సేకరణ, డంపింగ్ యార్డుకు




తరలించడంతో పాటు చెత్తను సైంటిఫిక్గా ల్యాండీ ఫీల్ చేసేలా 14 ఏళ్ల క్రితం ఒప్పందం చేసుకున్న రాంకీ సంస్థ కొంతకాలం క్రితం రాంకీ సస్టైనబుల్ పేరిట ప్రతి అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లలో తాగు నీటిని అందుబాటులోకి తెచ్చింది. తొలుత బాగానే మినరల్ వాటర్గా గొంతు తడిపిన ఈ నీటిలో ప్రస్తుతం నాణ్యత పెద్దగా కనిపిం చకపోవడంతో పాటు రకరకాల వాసనలు వస్తుండడంతో ఆ నీటిని సేవించేందుకు సిబ్బంది భయపడుతున్నారు. ఇక, నాలుగో తరగతికి చెందిన ఉద్యోగులు మధ్యాహ్నం భోజనం తర్వాత గత్యంతరం లేక రాంకీ సస్టైనబుల్ వాటర్నే సేవిస్తూ రకరకాల ఆరో గ్యపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

**కొందరికే పరిమితమైన మినరల్ వాటర్ సప్లై**

ట్యాంక్ బండ్ సమీపంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కొందరు అధికారు లకే మినరల్ వాటర్ సప్లై జరుగుతున్నదని సిబ్బంది ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రజలకు మౌలిక ఏర్పాట్ల ను అందించాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీపై ఉన్నా, ప్రధాన కార్యాలయంలో సందర్శ కులకు కనీసం తాగునీరు అందుబాటులో లేదు. బయటి నుంచి వివిధ రకాల పనుల మీదు ప్రధాన కార్యాలయానికి రాకపోకలు సాగిస్తున్న సందర్శకులకు దాహం వేస్తే వాటర్ బాటిల్ కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి నెలకొన్నది. రాంకీ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రతి అంతస్తు లో తాగునీటి యంత్రాలను ఏర్పాటు చేసినా, వాటిలో నుంచి వస్తున్న నీటిలో స్వచ్ఛత ఎంత, కనీసం పరిశుభ్రమైన నీరు సరఫరా అవుతుందా అనే విషయాన్ని కూడా పట్టిం చుకునే నాథుడే లేడు. ఈ క్రమంలో కొందరు అధికారుల ఛాంబర్లలో మాత్రమే చిన్న సైజు మినరల్ వాటర్ బాటిల్స్ దర్శనమిస్తున్నాయి. నగరవాసుల అవసరాలు, కనీసం ప్రధాన కార్యాలయానికి వచ్చే సందర్శకు లకు తాగునీరు వంటివి అందుబాటులోకి తెస్తూ, పేరుకు తగ్గట్టుగా మౌలిక వసతుల కల్పనలో పురోగమనం చెందాల్సిన జీహెచ్ఎంసీలో ఇష్టారాజ్య నిర్ణయాలు, తరుచూ బయటపడుతున్న అక్రమాలు, అవకతవ కలు, అధికారుల అక్రమార్జనలు వంటి విషయాలతో తిరోగమనం చెందుతున్నదనే వాదనలున్నాయి.

# ఇదిగో ట్రైనెట్ న్యూస్ పత్రిక శైలిలో కుదించి, ఆకర్షణీయంగా తయారు చేసిన వార్తా కథనం:

●భారత్‌లో 51వ డాప్లర్ వాతావరణ రాడార్ ప్రారంభం
●మిషన్ మౌసంతో వాతావరణ సన్నద్ధత మరింత బలోపేతం
●2014లో 14 రాడార్లు.. ఇప్పుడు 51 --- మరో 40 ఏర్పాటుకు ప్రణాళిక

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
ఒడిశాలోని సంబల్‌పూర్‌లో భారతదేశపు 51వ అత్యాధునిక డాప్లర్ వాతావరణ రాడార్‌ను కేంద్ర భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
సంబల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఈ రాడార్ ద్వారా పశ్చిమ ఒడిశాతో పాటు దక్షిణ జార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్ పరిసర ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులను మరింత సమర్థంగా పర్యవేక్షించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు.
2014లో దేశవ్యాప్తంగా కేవలం 14 డాప్లర్ వాతావరణ రాడార్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 51కు చేరిందని డా. జితేంద్ర సింగ్ వెల్లడించారు. 'మిషన్ మౌసం'లో భాగంగా మరో 40 రాడార్లను ఏర్పాటు చేయాలని





కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, దీంతో మొత్తం సంఖ్య సుమారు 81కు చేరనుందని తెలిపారు.
ఉరుములు, మెరుపులు, భారీ వర్షాలు, తుఫానులు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులను ముందుగానే గుర్తించి ప్రజలకు సకాలంలో హెచ్చరికలు అందించడంలో ఈ రాడార్లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.
స్థానిక స్థాయిలో మరింత ఖచ్చితమైన వాతావరణ అంచనాలను అందించేందుకు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు, వర్షపాతం కొలిచే పరికరాలు, రేడియోసోండ్ స్టేషన్లు, మైక్రోవేవ్ రేడియోమీటర్లను కూడా విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.
ఒడిశాలో బాలాసోర్, పూరీ, భువనేశ్వర్ ప్రాంతాల్లో మరిన్ని డాప్లర్ వాతావరణ రాడార్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. రాంచీ, కోల్‌కతా, జగదల్‌పూర్, పాట్నా ప్రాంతాల్లో కూడా వాతావరణ పర్యవేక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.
'నెబర్ ఫస్ట్', 'విశ్వ బంధు భారత్' స్ఫూర్తితో భారత వాతావరణ శాఖ 13 పొరుగు దేశాలకు వాతావరణ సమాచారం, తుఫానులు, ఆకస్మిక వరదల అంచనాలు, ముందస్తు హెచ్చరికల సేవలను అందిస్తున్నట్లు డా. జితేంద్ర సింగ్ వెల్లడించారు.
సంబల్‌పూర్ రాడార్ ఏర్పాటుకు సహకరించిన ఒడిశా ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విపత్తు నిర్వహణ అనుభవంతో అనుసంధానించడం ద్వారా ఒడిశాను మరింత లి"వెదర్ రెడీ, క్లైమేట్ రెసిలియెంట్ స్టేట్"లిగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.కావాలంటే దీనికి మరింత పవర్‌ఫుల్ మెయిన్ హెడ్డింగ్ ం 3 చిన్న సబ్‌హెడ్డింగ్‌లు కూడా తయారు చేస్తాను.

# ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికిపోయింది

●త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల ఆస్తులను దోచుకుంది
●రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికిపోయిందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సున్నా ఎకరాల నుండి వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎదిగిన భూ బకాసురుడు కేసీఆర్ అని మంత్రి విమర్శించారు. తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్ సభ ఎన్నికల అఫిడవిట్లో తెలిపిన కేసీఆర్ కు ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని మంత్రి ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాలు భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి కౌంటర్ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ఎన్నికల అఫిడవిట్ ను ఎక్స్ లో షేర్ చేస్తూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తరువాత అధికారంలో ఉన్న







పదేండ్లలో కేసీఆర్కు భూములు భారీగా పెరిగిన విషయం, స్వయంగా కేసీఆర్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ల ద్వారా స్పష్టమవుతుందన్నారు.

**బొంకుతున్నా కేటీఆర్**

బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని మంత్రి నిలదీశారు. ఇదంతా ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం ద్వారానే కదా అని ప్రశ్నించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబంలక్షల కోట్ల ఆస్తులను అక్రమంగా సంపాదించుకుంటే (డ్రామారావు (కేటీఆర్) మాత్రం పుట్టుకతోనే కేసీఆర్కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల అఫిడవిట్లో తప్పులు రాసి మోసం చేసారా? లేక, ప్రజలకు అబద్దాలు చెప్తున్నారా అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిలదీశారు.

## కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ కార్యక్రమంలో దీపక్ జాన్ అన్న

●ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు హాజరు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
మాణికేశ్వరి నగర్‌లోని కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ అన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ కార్యదర్శి బోధాస్ నర్సింహ, వెంకటేష్, సుదర్శన్, గోవింద్, నరేష్, శివరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శాసనసభ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన

●తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శాసనసభ ఆవరణలో జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనమండలి కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి, లెజిస్లేచర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలి

**చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ**
**22వ సంవత్సరం వినాయక ఉత్సవాలు ఘనంగా**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
టీం యువ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22వ సంవత్సరం వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని చిలకలగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ముఖ్య అతిథిగా సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమశిక్షణతో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.
వినాయక మండపాల నిర్వహణకు, శాంతిభద్రతల పరిరక్షణకు చిలకలగూడ పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టీం యువ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, సభ్యులు బాలు, రవికాంత్, దుర్గ, చందు, శరత్, శ్రీధర్ రెడ్డి, సన్నీ, సాయి, తేజ, శన్ముఖ్, శ్రీకర్, వెద్కంత్, అశ్విన్, యజ్ఞదత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా శక్తిని మరింత బలోపేతం చేద్దాం

**ఎల్. బి.స్టేడియంలోఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
సెప్టెంబర్ 17: తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఎల్ బీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ ఏ. సోనీబాలా దేవి, ఐఎఫ్ఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ గత రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా పలు కీలకమైన, క్రియాశీలక కార్యక్రమాలను అమలు చేస్తూ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు మరింత చేరువవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడా ప్రతిభను వెలికితీయడం, యువతను క్రీడల వైపు ఆకర్షించడం, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, సదుపాయాలు అందించడం లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఆమె వివరించారు.
ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో నిలిచినట్టే క్రీడారంగంలోనూ దేశంలో అగ్రగామిగా ఎదగాల్సిన అవసరం ఉందని డాక్టర్ సోనీబాలా దేవి అన్నారు. ఈ లక్ష్య సాధనకు క్రీడా సమాజం మొత్తం చిత్తశుద్ధితో సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు, సిబ్బంది, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసిన విక్రమ్ నాథ్**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 17:**
భారతదేశాన్ని అభివృద్ధి దిశగా ప్రధాని నరేంద్ర మోదీ తీసుకెళ్తున్నారన్నారని రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన్ (ఆర్ఏఎస్వై ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్ అన్నారు. ప్రధాని నిర్ణయాలతో 25 ఏళ్లలో భారత్ మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం నగరం లో ప్రధాని మోదీ 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు నిత్య అవసర వస్తువుల్ని పంపిణీ చేశారు. అదే విధంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను విక్రమ్ నాథ్ అందజేశారు. అనంతరం విక్రమ్ నాథ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీని చూసి దేశం గర్వపడుతోందని ఆయన అన్నారు. దేశంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వివరించారు. భేటీ భాచావో... భేటీ పడావో .. ఉజ్వల సహా తదితర పథకాల ద్వారా మహిళా సాధికారతకు సాధ్యమవుతుందన్నారు.

# 18 న హైదరాబాద్‌లో దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ మంత్రుల సదస్సు

- **సదస్సులో పాల్గొనున్న కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**
- **సదస్సుకు అవసరమైనపర్పాట్లు చేసిన వ్యవసాయ శాఖ**

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:
కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ (ణూడఖీఔ) అధ్వర్యంలో దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ, అనుబంధ రంగాల సదస్సు శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించనున్నారు. ఈ సదస్సులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ (ణూడఖీఔ) ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. 10.40 గంటలకు ప్రారంభమయ్యే సమీక్షా సమావేశంలో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (ణూవీ), రైతు రిజిస్ట్రీ, ఎరువుల యాప్ (ఖీఖీూ) పురోగతిని కేంద్ర అదనపు కార్యదర్శి డాక్టర్ ప్రమోద్ కుమార్ మెహెర్దా సమీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు.




అనంతరం రైతు కేంద్రీకృత విస్తరణ వ్యవస్థ అయిన రైతు నేస్తం కార్యక్రమంపై తెలంగాణ ప్రభుత్వం ప్రజంటేషన్ ఇవ్వనుండగా, వాతావరణ మార్పులను ఎదుర్కొనే విధానంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివరణ అందించనుంది. సుగంధ ద్రవ్యాలు, జీడిమామిడి, కోకో, కొబ్బరి, ఉద్యానవన రంగాల పురోగతిపై చర్చతో పాటు, పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (చీవీచీఖీ), జాతీయ వంటనూనెల మిషన్ - ఆయిల్ పామ్ (చీవీజుూ-ూ్రా) పురోగతిపై సమీక్ష జరుగనుంది. నకిలీ పురుగుమందులు, ఎరువుల నియంత్రణ, ఎరువుల బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అరికట్టడం వంటి అంశాలపై కూడా విస్తృత చర్చ చేపడతారు. ఉత్తమ విధానాల ప్రదర్శనలో భాగంగా పప్పుధాన్యాల ఉత్పత్తి విధానాలపై కర్ణాటక, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ-మార్కెటింగ్‌పై కేరళ, ఆధునిక ఖచ్చిత వ్యవసాయం-హైటెక్ వ్యవసాయంపై తమిళనాడు రాష్ట్రాలు తమ అనుభవాలను వివరించనున్నాయి. మధ్యాహ్నం 2.15 గంటల నుండి ముగింపు సమావేశం జరుగనుంది. ఇందులో , ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీ లాల్ జాట్, కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి అతిష్ చంద్ర చర్చల సారాంశాన్ని వెల్లడించనున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల వ్యవసాయ, ఉద్యాన శాఖ మంత్రులు ప్రసంగించనున్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రులు రామ్‌నాథ్ ఠాకూర్, భగీరథ్ చౌదరి కూడా సభను ఉద్దేశించి మాట్లాడనున్నారని పేర్కొన్నారు.

# వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు : డా.కె.ధర్మారావు

వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు అని సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సంస్కృతిరత్న డా.కె. ధర్మారావు అన్నారు. బర్కత్ పురలోని సంస్థ కార్యాల యంలో ఇట్ క్లా, ఫాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నా యి. ఈ సందర్భంగా వినాయకుడికి ధర్మారావు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛమైన మనసుతో, మంచి హృద యంతో శ్రీ గణపతిని ఆరాధిస్తే, ఆయన మన ప్రతి మంచి కార్యాన్ని విజయవం తం చేసి, అన్ని విఘ్నాలను తొలగిస్తా డని తెలిపారు. సమస్త విఘ్నాలను తొల గించి, శుభాలను చేకూర్చే ప్రథమ పూజ్యుడు మన గణపతి అని, ఏ పూజ, ఏ కార్యం ప్రారం భించినా ముందుగా వినాయ కుడిని స్మరించుకోవడం మన సనాతన సంప్రదాయం, ఆయన రూపం, గుణాలు అన్నీ మంగళ కరమైనవే అన్నా రు. ఈ కార్యక్ర మంలో సంస్థల సభ్యులు, తదిత రులు వినాయకుని పూజలో పాల్గొన్నారు.



# తెలుగు అనువాదం:

**ఇండియన్ డిఫెన్స్ సర్వీస్ ఆఫ్ ఇంజినీర్స్ 77వ ఆవిర్భావ దినోత్సవం**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17, 2026:




రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ (వీజుూ)కు చెందిన ఇండియన్ డిఫెన్స్ సర్వీస్ ఆఫ్ ఇంజినీర్స్ (×ణూజు) అధికారులు తమ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని సెప్టెంబర్ 17, 2026న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోజంతా ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేశారు.
'వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్య సాధన దిశగా నైతికత, జవాబుదారీతనం, అత్యుత్తమత' అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో రైల్వే మంత్రిత్వ శాఖ, కేంద్ర విజిలెన్స్ కమిషన్, డిఫెన్స్ అకౌంట్స్ విభాగం, నేషనల్ హైవేస్ అథారిటీ, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.
సదస్సును ఉద్దేశించి ఎంఈఎస్ ఇంజినీర్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ వికాస్ రోహెల్లా మాట్లాడుతూ, మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్‌లో నైతికత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్ మెజర్‌మెంట్ బుక్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.
ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలోని ప్రతి దశతో పాటు అధికారుల విచక్షణాధికార వినియోగం కూడా తప్పనిసరిగా నైతిక సూత్రాలకు అనుగుణంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కోర్ ఆఫ్ ఇంజినీర్స్‌కు చెందిన సీనియర్ అధికారులు, సర్వేయర్లు, ఆర్కిటెక్టులు, బ్యారక్ అండ్ స్టోర్స్, అడ్మినిస్ట్రేషన్ తదితర కేడర్ సంఘాల ప్రతినిధులతో పాటు మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్‌కు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది

- **తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:
ప్రజా ప్రభుత్వంలో మహాలక్ష్మీ పథకం, నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందించడం మొదలగు ప్రభుత్వ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు. గురువారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో సెప్టెంబర్, 17వ తేదీ పురస్కరించుకుని జాతీయ జెండాను చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, అప్పటి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేయడానికి హైదరాబాద్ కు చెందిన ప్రజా సంఘాలు ఉద్యమాలు, సభలు, సమావేశాలు నిర్వహించి నైజాం నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడ్డారు. హైదరాబాద్ విలీన చరిత్రలో రజాకార్ల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాలను ఆయన వెల్లడించారు. భారత ప్రభుత్వంతో చర్చలతో పరిష్కారం కాకపోవడంతో సెప్టెంబర్ 13వ తేదీన ఆపరేషన్ పోలో ప్రారంభించి భారత సైన్యం మూడు వైపులా హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనితో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. ఆ విధంగా సెప్టెంబర్, 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత వచ్చిందని అన్నారు. భారత దేశానికి 1947 ఆగష్టు, 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ ప్రాంతానికి మాత్రం 1948 సెప్టెంబర్, 17వ తేదీన వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రస్థానంలో అనేక మంది పాల్గొని తమ త్యాగాలు, పోరాటాల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న పతాకావిష్కరణ కార్యక్రమం అని ఆయన తెలిపారు. కొన్ని రాజకీయ శక్తులు దీనిని మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా వాడుకుంటున్నారని, కానీ ఇది నైజాం నిరంకుశ పాలన నుండి మనకు విముక్తి వచ్చిన దినంగా గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటంలో అందరితోపాటు అనేక ముస్లీం కుటుంబాలు ప్రాణాలు కోల్పోయాని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని సెప్టెంబర్, 17వ తేదీన నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. అదే విధంగా రాబోయే కాలంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో అనేక పరిశ్రమల స్థాపన, అర్బన్ డెవెలప్ మెంట్, క్రీడా రంగం, ఫార్మా రంగం, ఐ.టి. వంటి అనేక సంస్థలు భాగస్వామ్యం అవుతున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 19 నుండి 23 వరకు శిల్పారామంలో పూంపుహార్ "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో"

- **19న ప్రారంభించనున్న తమిళనాడు సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా**
- **తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్**

హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17: :
ఈ నెల 19 నుండి 23 వ తేదీ వరకు శిల్పారామంలో పూంపుహార్ పేరుతో "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో" నిర్వహిస్తున్నట్లు
తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వెల్లడించారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ అయిన తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ "పూంపుహార్" పేరుతో 19 నుండి 23 వరకు శిల్పారామంలో "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో" లో తమిళనాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన నైపుణ్యం కలిగిన కళాకారులు తయారు చేసిన అనేక రకాల అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శన ద్వారా తమిళనాడు వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళా వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం జరుగుతుందని వివరించారు. ఈరోజు ఆయన విడుదల చేసిన ప్రకటన లో ఈ ప్రదర్శనను తమిళనాడు ప్రభుత్వ సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా 19 న ఉదయం గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. అమృత జ్యోతి హాజరు కానున్నారు. ఈ ప్రదర్శనలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి సంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు ఆర్ట్ ప్లేట్లు, పేపియర్-మాచే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాఖండాలు, మట్టి మరియు టెర్రకోట ఉత్పత్తులు, చెరకు/కేన్ ఫర్నిచర్, అరటి నార ఉత్పత్తులు, జనపనార (జ్యూట్) ఉత్పత్తులు, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప ద్రవ్యాలు, సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారు చేసిన వస్త్రాలు , చేనేత ఉత్పత్తులు, తదితర అనేక సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వివరించారు.



# పరిషత్తులో పరిణత వాణి ప్రసంగం

హైదారాబాద్, త్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 17:



డా దేవుల పల్లి రామానుజ రావు కళామందిరంలో తిలక్ రోడ్. అబిడ్స్ యందు
65 యేళ్ళు పైబడిన ప్రముఖ కవుల జీవిత చరిత్ర నే ఈ పరిణిత వాణి కార్యక్రమం
ఆచార్య ఎల్లూరి శివారెడ్డిఱ ప్రసంగిస్తూ పరిణిత చెందిన లలిత కళారంగం నుండి డా "కళాకృష్ణ గారికి ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. డా" రింగు రామమూర్తి స్వాగతోపన్యాసం చేస్తూ పరిషత్తు అంటే సాహిత్యానికి. కళలకు భాషకు పుట్టినిల్లు అన్నారుప్రముఖ ఆంధ్ర నాట్య గురువు నర్తకుడు డా కళాకృష్ణ ప్రసంగ కర్తగా ప్రసంగిస్తూ 65 యేండ్లు పైబడిన ప్రముఖుల జీవిత చరిత్రని పరిణిత వాణి ఇది జ్ఞానపీఠ అవార్డు గ్రహీత స్థాపించిన ప్రక్రియ అన్నారు పరిషత్తు లో 12 సంపుటాలు ముద్రించబడ్డాయి వివిధ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడే గ్రంథాలు అన్నారు
ఈ కార్యక్రమంలో ప్రాచ్యకళాశాల ప్రిన్సిపల్ డా. అజ్మీరా సిల్మా నాయక్. డా. గౌరీ శంకర్. పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు. డా. ఉదయ్ వర్లు పాల్గొన్నారు

# గణేష్ మండపాల వద్ద రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం..

నాచారం, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17 :
గణేష్ సురక్ష సంకల్ప్- 2026 లో భాగంగా 'మెరుగైన భవిష్యత్తు కోసం సంకల్పం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లాపూర్ ఎన్ ఎఫ్ సి యువసేన ఆధ్వర్యంలో ఎన్ ఎఫ్ సి కాలనీలోని గణేష్ మండపాల వద్ద రోడ్ సేఫ్టీపై ప్రజలు, యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి రోడ్ సేఫ్టీ డీసీపీ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీ నాగరాజు, రోడ్ సేఫ్టీ సీఐ ప్రదీప్ కుమార్, డీఐ వరుణ్ కాంత్ రెడ్డి, ఎస్ఐ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజలతో అధికారులు మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, వేగాన్ని నియంత్రించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గణేష్ ఉత్సవాల సమయంలో ప్రజలు, యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పోలీసు అధికారులు సూచించారు.




edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136